TITLE CODE: APTEL16281
తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation
ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ
సంపుటి : 01 | సంచిక : 97 | ఎడిటర్ : ఎం. రమేష్ | శుక్రవారం, మార్చి 8, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-

## చంద్రబాబు పేరు చెబితే మోసాలు, వంచనలే

- మేనిఫెస్టోను చెత్తబుట్టలో పడేసిన వ్యక్తి చంద్రబాబు
- చంద్రబాబును నమ్మడమంటే కాటేసే పామును నమ్మడమే
- వివాహ వ్యవస్థకే మచ్చగా దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్
- కార్లను మార్చినట్లు భార్యలను మార్చేస్తాడు
- అనకాపల్లి సభలో ఏకిపారేసిన సిఎం జగన్
- చేసిన మంచిని గుర్తుంచుకోవాలని మహిళలకు వినతి

చంద్రబాబు పేరు చెబితే మోసాలు, వంచనలే గుర్తొస్తాయని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దుయ్యబట్టారు. చంద్రబాబు పేరు చెబితే పొదుపు సంఘాలకు చేసిన దగా గుర్తొస్తుందన్నారు. దత్తపుత్రుడి పేరు చెబితే వివాహ వ్యవస్థకే మచ్చగా గుర్తొస్తాడు. కార్లను మార్చినట్లు భార్యలను మార్చేస్తాడంటూ పవన్ కళ్యాణ్‌పై సీఎం ధ్వజమెత్తారు. వీరద్దరూ కలిసి 2014లో వాగ్దానాలు ఇచ్చి మోసం చేశారు. బ్యాంకుల్లో పెట్టిన బంగారం విడిపిస్తానంటూ దగా చేశారంటూ సీఎం జగన్ నిప్పులు చెరిగారు. 2014లో ఒక్క వాగ్దానం అయినా చంద్రబాబు అమలు చేశాడా?. మేనిఫెస్టోను చెత్తబుట్టలో పడేసిన వ్యక్తి చంద్రబాబు. పండంటి బిడ్డ పథకం పేరుతో మోసం చేశారు. కాల్‌మనీ సెక్స్ రాకెట్‌ను నడిపించిన ప్రభుత్వం చంద్రబాబుది. చంద్రబాబును నమ్మడం అంటే కాటేసే పామును నమ్మడమే. వీరిని నమ్మడం అంటే



తినేసే పులిని ఇంటికి తెచ్చకోవడమే. చంద్రబాబు పేరు చెబితే గుర్తొచ్చే పథకం ఒక్కటీ లేదు. ఎన్నికలు వచ్చినప్పుడే చంద్రబాబుకు బీసీలు గుర్తొస్తారు. బీసీలకు చంద్రబాబు చేసింది సున్నా రాబోయే రోజుల్లో మరిన్ని అబద్దాలు చెబు తారు.

-అనకాపల్లి, పీపుల్స్ మోటివేషన్


5

## పదేళ్లుగా మనలను గొర్రెలుగా మార్చారు



- ప్రత్యేకమోదాపై పోరాడకుండా ఏమార్చారు
- చంద్రబాబు, జగన్ ఇద్దరూ మోసగాళ్లే
- హోదావచ్చి వుంటే ఎపి ఎప్పుడో అభివృద్ధి అయ్యేది
- మోడీ కేడిలా ఎపిని మోసం చేశారు
- ఇక సింహాల్లో పోరాడితేనే హోదా సాధ్యం
- కాంగ్రెస్ మాత్రమే దీన్ని సాకారం చేయగలదు
- పార్టీ ఆందోళనా కార్యక్రమంలో షర్మిల పిలుపు

2




కె. రమ్యశ్రీ ఆర్టిస్ట్, బి.బి.ఎ., తాడిపత్రి

## టిడిపి-జనసేన మరో అడుగు

17న చిలకలూరిపేటలో భారీ సభ


ఉమ్మడి మేనిఫెస్టో ప్రకటన చేస్తామని వెల్లడి

2



## కోటప్పకొండకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

గుంటూరు,మార్చి7(పీపుల్స్ మోటివేషన్) :



కోటప్పకొండ తిరునాళ్ల సందర్భంగా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతోంది. రెండు మూడు రోజుల పాటు భారీ సంఖ్యలో బస్సులను తిప్పుతారు. గుంటూరు నుంచి చిలకలూరిపేట మీదుగా కోటప్పకొండకు చేరుకునే వీలుంది. గుంటూరు నుంచి నరసరావుపేట మీదుగా కోటప్పకొండకు వెళ్లవచ్చు. అటు చిలకలూరిపేట రోడ్డులో, ఇటు నరసరావుపేట వైపు కూడా ప్రత్యేకంగా బస్‌స్టేషన్ ఏర్పాటు చేసారు. వందలాది బస్సులు వెంట వెంటనే తిరుగుతుంటాయి. రాత్రి అయ్యేసరికి కొండ వద్ద జనసంద్రమై ఉంటుంది. కార్తీకమాసంలో కొండ పైకి సోమవారం, ఆదివారం రోజుల్లో బస్సులు తిరుగుతాయి. నరసరావుపేట, కోటప్పకొండ, చిలకలూరిపేటకు నిత్యం బస్సులు తిరుగుతుంటాయి. రాయలసీమ, వినుకొండ ప్రాంతాల నుంచి వచ్చే యాత్రికులు నరసరావుపేట మండలం పెట్లూరివారి పాలెం వద్ద నుంచి కుడివైపునకు మళ్లి కొండకు చేరవచ్చు. తిరునాళ్ల రోజు ప్రభుత్వపరంగా అన్ని శాఖల స్టాళ్లు పెట్టడం కొన్నేళ్లుగా ఆనవాయితీగా వస్తోంది. తిరునాళ్లకు వచ్చిన రైతాంగానికి ప్రభుత్వ పథకాల గురించి తెలియజేస్తారు. భద్రత పరంగా కోటప్పకొండకు పోలీసు అధికారుల ప్రత్యేక క్యాంప్ ఏర్పాటవుతోంది. పోలీసు అధికారుల కోసం ప్రత్యేకంగా గుడారాలు నిర్మించారు.




విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ.. ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా..? బాధ్యతాయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా..? అయితే రండి... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

పీపుల్స్ మోటివేషన్ తెలుగు దినపత్రికలో

నియోజకవర్గ ఇంచార్జ్‌లు మండల రిపోర్టర్‌లు కావలెను..

సంప్ర : 80086 22746

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation



## టిడిపి-జనసేన మరో అడుగు

- 17న చిలకలూరిపేటలో భారీ సభ
- ఉమ్మడి మేనిఫెస్టో ప్రకటన చేస్తామని వెల్లడి

**అమరావతి, మార్చి7(పీపుల్స్ మోటివేషన్) :**

ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల వేడి మరింత తీవ్ర స్థాయికి వెళ్తోంది. ఇప్పటికే అభ్యర్థుల ప్రకటనతో ముందంజలో ఉన్న టీడీపీ జనసేన ఇప్పుడు మేనిఫెస్టోపై ఫోకస్ పెట్టింది. బుధవారం సమావేశమైన టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. ఈ చర్చల్లో భాగంగా మేనిఫెస్టోపై కూడా ఓ నిర్ణయానికి వచ్చారు. టీడీపీ, జనసేన కూటమి ఉమ్మడి మేనిఫెస్టో ఈనెల 17న విడుదల చేయాలని నిర్ణయంచారు. ఇరు పార్టీల అధినేతల సూచనలతో సమావేశమైన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ గురువారం ఉదయం సమావేశమై ఈ నిర్ణయం తీసుకున్నారు. చిలకలూరిపేటలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసి అందులో ఉమ్మడి మేనిఫెస్టో విడుదల చేయాలని నిర్ణయించారు. టీడీపీ జనసేన ఉమ్మడిగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన అచ్చెన్నాయుడు...ఐదేళ్లు రాష్ట్ర ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర భవిష్యత్తు కోసమే టీడీపీ - జనసేన పొత్తు పెట్టుకున్నాయని వెల్లడించారు. అభ్యర్థుల ప్రకటన తర్వాత రెండు పార్టీల మధ్య తగాదాలు పెట్టాలని వైసీపీ ప్రయత్నించిందని అవి వర్కౌట్ కాలేదన్నారు. ఈ నెల 17 న చిలకలూరిపేటలో భారీ సభ నిర్వహణకు రెండు పార్టీల నిర్ణయించినట్టు తెలిపారు. ఉమ్మడి మేనిఫెస్టోతో పాటు భవిష్యత్ ప్రణాళికను అదే రోజు వివరిస్తామన్నారు. చరిత్ర సృష్టించేలా 10 లక్షల మందితో చిలకలూరిపేటలో సభ నిర్వహిస్తామని అచ్చన్నాయుడు అన్నారు. అనంతరం మాట్లాడిన నాదెండ్ల మనోహర్... చిలకలూరిపేట సభలో అందరూ భాగస్వామ్యం కావాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. వివిధ స్థాయిల్లో కమిటీలు ఏర్పాటు చేసి సభను విజయవంతం చేస్తామన్నారు. సూపర్ 6 నినాదంతో అభివృద్ధి లక్ష్యంతో ముందుకెళ్తున్నా మమని తెలిపారు. పవన్ కళ్యాణ్ భద్రతా సిబ్బంది, జనసేన టీంలను పోలీసులు భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ప్రతిపక్షాలను భయపెట్టాలని ప్రయత్నం చేస్తే అది సఫలం కాదన్నారు. టీడీపీ-జనసేన ఉమ్మడి ప్రయాణం ముమ్మాటికీ రాష్ట్రం.. ప్రజలకోసమే అని నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ఈనెల 17న ఇరుపార్టీలు చిలకలూరిపేటలో నిర్వహించబోయే ఉమ్మడి బహిరంగసభ నిజంగా చరిత్ర సృష్టిస్తుందన్నారు. టీడీపీ - జనసేన ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజలకు జరిగే మేలు ఏమిటో ఆ సభలోనే పవన్ కల్యాణ్ ప్రకటిస్తారన్నారు. జనసైనికులు, వీరమహిళలు ఏ విధంగా సభను విజయవంతం చేయాలో ఆలోచించుకొని, ఎవరికివారు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. ప్రతి గ్రామం నుంచి ప్రజలు స్వచ్ఛందంగా సభకు తరలివచ్చేలా జనసైనికులు పట్టుదలగా పని చేయాలన్నారు.

## జమ్మికుంటలో దాణాపూర్ ఎక్స్‌ప్రెస్ హాల్ట్

- రైల్వేశాఖకు కృతజ్ఞతలు తెలిపిన బండి

**కరీంనగర్, మార్చి7(పీపుల్స్ మోటివేషన్) :**

కరీంనగర్ ప్రజలకు రైల్వే శాఖ శుభవార్త చెప్పింది. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న చిరకాల వాంఛ నెరవేర్చనుంది. సికింద్రాబాద్- దాణాపూర్ ఎక్స్ ప్రెస్ రైలు (12791/92) ఈనెల 12 నుంచి జమ్మికుంటలో ఆగనుంది. ప్రతిరోజు ఉదయం 11 నుంచి 11.30 గంటల మధ్య జమ్మికుంటలో ఈ రైలు ఆగనుంది. దాణాపూర్ ఎక్స్ ప్రెస్‌ను జమ్మికుంటలో ఆపేలా చర్యలు తీసుకోవాలని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు గత కొన్నేళ్లుగా కోరుతున్నారు. ఈ విషయంలో ప్రజాప్రతినిధులపై తీవ్రమైన ఒత్తిడి తెస్తున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకున్న బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ పలుమార్లు కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. సాధ్యాసాధ్యాలపై రైల్వే శాఖ ఉన్నతాధికారులతో చర్చించారు. రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో స్వయంగా మాట్లాడారు. తప్పనిసరిగా జమ్మికుంటలో ఆగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సానుకూలంగా స్పందించిన రైల్వే మంత్రి ఈ మేరకు చర్యలు తీసుకోవాలని రైల్వే శాఖ అధికారులను ఆదేశించారు. సికింద్రాబాద్ నుంచి దాణాపూర్ వెళ్లే ఎక్స్ ప్రెస్ రైలును జమ్మికుంట స్టేషన్‌లో ఆగేలా ఏర్పాట్లు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల 25 నిమిషాలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరే దాణాపూర్ ఎక్స్ ప్రెస్ ఖాజీపేట మీదుగా జమ్మికుంట చేరుకోనుంది. ఉదయం 11 నుంచి 11.30 గంటల మధ్య జమ్మికుంటలో ఈ రైలు ఆగుతుంది. అక్కడి నుంచి పెద్దపల్లి, రామగుండం, మంచిర్యాల, బెల్లంపల్లి, సిర్పూర్ కాగజ్ నగర్, బల్లార్షా, చంద్రాపూర్, నాగపూర్ మీదుగా జబల్ పూర్, సాత్నా, వారణాసి(కాశీ), బక్సర్ మీదుగా 5 రాష్ట్రాలు ప్రయాణించి దాణపూర్ చేరుకుంటుంది. జమ్మికుంటతో కలిసి మొత్తం 30 స్టేషన్లలో ఈ రైలు ఆగుతుంది. దాదాపు 34 గంటలపాటు నడిచే ఈ రైలు 1830 కి.మీలు ప్రయాణించనుంది. మహారాష్ట్రలోని నాగపూర్‌తోపాటు ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కాశీ వెళ్లాలనుకునే ప్రయాణీకులకు దాణాపూర్ ఎక్స్ ప్రెస్ ఎంతో ఉపయోగపడనుంది. దాణాపూర్ నుంచి ప్రతిరోజు మధ్యాహ్నం 12.15 గంటలకు బయలుదేరే ఈ రైలు మరుసటి రోజు రాత్రి 9.30 గంటలకు సికింద్రాబాద్ చేరుకోనుంది. ప్రయోగాత్మకంగా మాత్రమే ఈ రైలును జమ్మికుంటలో ఆపుతున్నామని, ప్రయాణీకుల రద్దీ, డిమాండ్‌ను బట్టి రెగ్యులర్‌గా నడిపేలా చర్యలు తీసుకుంటామని దక్షిణ మధ్య రైల్వే అధికారులు పేర్కొన్నారు. దాణాపూర్ ఎక్స్ ప్రెస్ రైలును జమ్మికుంటలో ఆపడంపై బండి సంజయ్ కుమార్ సంతోషం వ్యక్తం చేశారు. కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రైల్వే శాఖ అధికారులకు థాంక్స్ చెప్పారు. నాగపూర్, కాశీ సహా ప్రసిద్ధ పట్టణాలతోపాటు 5 రాష్ట్రాలకు వెళ్లాలనుకునే ప్రయాణీ కులంతా ఈ రైలును వినియోగించుకోవాలని కోరారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు రైల్వే శాఖ నిర్ణయంపట్ల హర్షం వ్యక్తం చేశారు. దాణాపూర్ ఎక్స్ ప్రెస్‌తో కాశీ, నాగపూర్ వంటి పట్టణాలకు నేరుగా వెళ్లే అవకాశం కలిగిందని, తద్వారా ఎంతో సమయం, డబ్బు ఆదా అవుతాయని అభిప్రాయపడ్డారు. తమ విజ్ఞప్తికి స్పందించిన బండి సంజయ్‌కు, రైల్వే శాఖకు ధన్యావాదాలు తెలిపారు.

# పదేళ్లుగా మనలను గొర్రెలుగా మార్చారు






- ప్రత్యేకమోదాపై పోరాడకుండా ఏమార్చారు
- చంద్రబాబు, జగన్ ఇద్దరూ మోసగాళ్లే
- హోదావచ్చివుంటే ఎపి ఎప్పడో అభివృద్ధి అయ్యేది
- మోడీ కేడిలా ఎపిని మోసం చేశారు
- ఇక సింహాల్లో పోరాడితేనే హోదా సాధ్యం
- కాంగ్రెస్ మాత్రమే దీన్ని సాకారం చేయగలదు
- పార్టీ ఆందోళనా కార్యక్రమంలో షర్మిల పిలుపు

**విజయవాడ, మార్చి7(పీపుల్స్ మోటివేషన్) :**

రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఊపిరి లాంటిది. ఈ విషయంలో తల్లి లాంటి ఏపీని జగన్ వెన్నుపోటు పొడిచారని పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ప్రతిపక్ష నేతగా నిరాహార దీక్షలు చేశారు. మూకుమ్మడి రాజీనామాలు చేద్దామన్నారు. సీఎం అయ్యాక ఆ పార్టీ నుంచి ఒక్కరైనా రాజీనామా చేశారా? ఒక్కటైనా నిజమైన పోరాటం చేశారా? అని సూటిగా ప్రశ్నించారు. ప్రత్యేక హోదా కోసం పోరాటం చేస్తానని వైఎస్ షర్మిల ప్రకటించారు. రాష్ట్రం విడిపోయి పదేళ్లు అవుతున్నా హోదా రాలేదన్నారు. పదేళ్ల నుంచి ఆంధ్రవారిని అధికార పార్టీలు గొర్రెలను చేశారని షర్మిల ధ్వజమెత్తారు. హోదా కోసం సింహాల మాదిరిగా ఉద్యమించాల్సిన సమయం వచ్చిందన్నారు. హోదా గురించి తలచుకొని షర్మిల కన్నీటి పర్యంతం అయ్యారు. 'గత పదేళ్ల నుంచి హోదా ఊసే లేదు. హోదా అంటే ఏంటోనని వింతగా చూస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ కోసం ప్రత్యేక హోదా ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ ఉద్యమించాలని నిర్ణయించు కుంది. ప్రత్యేక హోదా ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడకుంటే హోదా రాదు. 10 ఏళ్లలో ఏ ఒక్కరూ పోరాటం చేయలేదు. ప్రత్యేక హోదా - ఆంధ్రుల హక్కు. ప్రజలు గొర్రెల లెక్క కాదు...సింహాల లెక్క బ్రతకాలని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చెప్పారు. గొర్రెలను బలి ఇస్తారు.. సింహాలను బలి ఇవ్వరు అన్నారు. హోదా విషయంలో 10 ఏళ్లు గొర్రెలు అయ్యాం. మొదటి 5 ఏళ్లు చంద్రబాబు గొర్రెలను చేశాడు. తర్వాత 5 ఏళ్లు జగన్ గొర్రెలను చేశాడు. ఇప్పుడు మనం గొర్రెలం కాదు సింహాలం. సింహాల మాదిరిగా పోరాటం చేయక పోతే హోదా రాదు. పోరాడితే పోయేది ఏమి లేదు..బానిస సంకెళ్లు తప్పా అని' షర్మిల విరుచుకుపడ్డారు. 'తాము ఇన్నాళ్లు మంచిగా ఉన్నది చాలు. అలా ఉంటే హోదా ఇచ్చారా ? మంచిగా ఉంటే పోలవరం కట్టారా? ఆంధ్రులను మోసం చేసిన ప్రధాని మోదీ ఒక డిఫాల్టర్. మోదీ ఒక కేడీ. హోదా వచ్చి ఉంటే మన రాష్ట్రం డెవలప్ అయ్యేది. హోదా వస్తే రూ.15 లక్షల కోట్లు వచ్చేవి. జగన్ ఆన్నకి అభివృద్ధి ధ్యాస లేదు. మాట ఇచ్చి మడత పెట్టిన ఘనత జగన్‌ది. జలయజ్ఞం కింద వైఎస్ఆర్ కట్టిన ప్రాజెక్టులకు దిక్కులేదు. వ్యక్తిగత రాజకీయాల కోసం ఏపీకి రాలేదు. రాజకీయాలు కావాలంటే 2019లో ఇక్కడ పార్టీ ఏర్పాటు చేసే వారం. హోదా సాధన, విభజన సమస్యల కోసం వచ్చా. రాహుల్ గాంధీ ఇచ్చిన మాటతో వైఎస్ఆర్ బిడ్డ ఆంధ్రలో అడుగు పెట్టింది. హోదాపై మొదటి సంతకం పెడతా అని హామీ ఇచ్చారు. అందుకే వచ్చా. హోదా లేకపోతే ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి లేదు. హోదా రాకపోతే మన బిడ్డలకు ఉద్యోగాలు రావు. రాష్ట్రానికి భవిష్యత్ లేదు. ప్రత్యేక హోదా ఊపిరి అవుతుంది. ఊపిరి లేకుండా బ్రతక గలమా ? రాష్ట్రమంతా కాంగ్రెస్ శ్రేణులు ఉద్యమించాలి. హోదా సాధించే వరకు విశ్రమించేది లేదు అని' షర్మిల స్పష్టం చేశారు. బీజేపీకి రాష్ట్రంలో ఒక్క ఎంపీ లేరు .. ఒక్క ఎమ్మెల్యే లేరు. అయినా రాష్ట్రంలో బీజేపీ రాజ్యం ఎలుతుంది. జగన్ ఆంధ్ర రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టారు. జగన్ అధికారంలో ఉంటే బీజేపీ ఉన్నట్లే. హోదా వచ్చి ఉంటే వేల సంఖ్యలో పరిశ్రమలు వచ్చేవి. రాష్ట్ర విభజన జరిగి 10 ఏళ్లు దాటిన రాజధాని లేదు. హైదరాబాద్ 10 ఏళ్లు ఇస్తే అవసరం లేదని వచ్చారు. ఇక్కడ ఏం ఉద్ధరించారు. రాష్ట్రానికి సిగ్గు చేటు. ఇతర రాష్ట్రాల్లో అభివృద్ధి వేగంగా జరుగుతుంది. రాష్ట్రం మాత్రం 25 ఏళ్లు వెనక్కి వెళ్ళింది. ఆంధ్ర అభివృద్ధి నాది అని మోదీ హామీ ఇచ్చారు. ఏ ఒక్క హామీ సైతం నెరవేర్చలేదు అని' వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. వ్యక్తిగత కారణాల వల్ల తాను ఏపీ రాజకీయాల్లోకి అడుగుపెట్టలేదని వైఎస్ షర్మిల అన్నారు. అలా అనుకుంటే 2019లోనే ఇక్కడ అడుగు పెట్టేదాన్ని అని వ్యాఖ్యానించారు. పోరాడకపోతే ప్రత్యేక హోదా ఎప్పటికీ రాదన్నారు. ఈ క్రమంలో ఆమె భావోద్వేగానికి గురై కంటతడి పెట్టుకున్నారు. 'హోదా మన బిడ్డల హక్కు.. దీన్ని ఎంతమంది పట్టించుకున్నారు? అది వచ్చి ఉంటే రాజధాని, పోలవరం మనం కట్టుకోలేమా? మన రాష్ట్రం ఎందుకు తక్కువగా ఉండాలి. ప్రత్యేక హోదా ఇస్తానన్న ఏకైక వ్యక్తి రాహుల్ గాంధీ. ఆయన మాటతోనే నేను ఏపీ రాజకీయాల్లో అడుగుపెట్టా అని షర్మిల అన్నారు.

## బిఆర్ఎస్ దిక్కుమాలిన విధానాలతో అభివృద్ధి వెనక్కి

- హైదరాబాద్ అభివృద్ధికి కేంద్రం సహకారం కోరుతూనే ఉంటా
- రాజీవ్ రహదానరి ఎలివేటెడ్ కారిడార్‌కు సిఎం శంకుస్థాపన
- ఉత్తర తెలంగాణ ముఖచిత్రం మారుతుందని వెల్లడి

**హైదరాబాద్, మార్చి7(పీపుల్స్ మోటివేషన్) :**

పదేళ్ల బీఆర్ఎస్ దిక్కుమాలిన విధానాలతో ప్రజలు నష్టపోయారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజల అవసరాన్ని మర్చిపోయి గత కేసీఆర్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో గిల్లికజ్జాలు పెట్టుకుందని అన్నారు. దీంతో రాజీవ్ రహదారి ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్టును పక్కన పెట్టిందని మండిపడ్డారు. గురువారం నాడు సికింద్రాబాద్ అల్వాల్ టిమ్స్ సమీపంలో రాజీవ్ రహదారి ఎలివేటెడ్ కారిడార్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. రాజీవ్ రహదారి ఎలివేటేడ్ కారిడార్ పూర్తయితే మేడ్చల్, కుత్బుల్లాపూర్, కరీంనగర్, ఆదిలాబాద్ ప్రయాణం సులభతరం అవుతుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఘర్షణతో ఈ ప్రాజెక్టు ఆలస్యమైందని చెప్పారు. తాము అధికారంలోకి రాగానే కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి సమస్యను పరిష్కరించామని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీని, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కలిసి ఈ ప్రాజెక్టు అవసరాన్ని వివరించామని చెప్పారు. భూముల కేటాయింపు, చాంద్రాయణగుట్ట రక్షణ శాఖ భూముల లీజ్ రెన్యూవల్ చేయకుండా గత బీఆర్ఎస్ ప్రభుత్వం జాప్యం చేసిందని మండిపడ్డారు. అధికారంలోకి రాగానే తక్షణమే తాము అధికారులతో సమీక్షించి రక్షణ శాఖకు భూములు అప్పగించామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఎలివేటేడ్ కారిడార్ పూర్తయితే మేడ్చల్ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం సహకరించడంతో కేంద్రం కూడా తమకు సహకరించిందని వివరించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో హైదరాబాద్‌లో ఏదైనా ఒక శాశ్వత అభివృద్ధి పనిని చేశారా? అని ప్రశ్నించారు. ఉత్తర తెలంగాణ అభివృద్ధి చెందాలంటే ఎలివేటేడ్ కారిడార్ పూర్తవ్వాలని అన్నారు. ప్రజల అవసరాల కోసమే ఒక మెట్టు దిగానని.. రాజకీయాల కోసం కాదని చెప్పారు. ఈ నగరంలో ఏదైనా అభివృద్ధి జరిగిందంటే అది కాంగ్రెస్ పాలనలోనే అని తెలిపారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో గంజాయి, డ్రగ్స్, పబ్బులు తప్ప ఏం అభివృద్ధి చేశారని నిలదీశారు. ఈ ఎలివేటేడ్ కారిడార్ ఉత్తర తెలంగాణ అభివృద్ధికి ముఖద్వారంగా నిలుస్తుందని తెలిపారు. అభివృద్ధి కోసం భవిష్యత్‌లోనూ కేంద్రాన్ని అడుగుతూనే ఉంటామని.. కేంద్రం సహకరించకపోతే కొట్లాడుతామని అన్నారు. ఈ నగరాన్ని అంతర్జాతీయ నగరంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే రాజకీయాలని.. ఎన్నికలు ముగిశాక అభివృద్ధి తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కంటోన్మెంట్ ప్రాంతాన్ని కూడా అభివృద్ధి చేస్తామని తెలిపారు. తమ పోరాటం ఫలించిందని మాజీమంత్రి కేటీఆర్ అంటున్నారు... ఆయన ఏం పోరాటం చేశారని ప్రశ్నించారు. ట్విట్టర్‌లో వ్యంగ్యంగా పోస్టులు పెట్టుడు తప్పితే ఆయన చేసిందేమి లేదని ధ్వజమెత్తారు. తాము కేంద్రం నుంచి అనుమతులు తీసుకొస్తే కేటీఆర్ పోరాటం చేశారని చెప్పుకుం టున్నారని విరుచుకుపడ్డారు. హైదరాబాద్ నగర అభివృద్ధి కోసం ఇందిరా పార్కు వద్ద కేటీఆర్ ఆమరణ దీక్ష చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. అభివృద్ధి కోసం భవిష్యత్ లోనూ కేంద్రం సహకారాన్ని కోరుతూనే ఉంటామని.. కేంద్రం సహకరించకపోతే కొట్లాడుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ ను అంతర్జాతీయ నగరంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. 11.3 కిలో మీటర్లు పొడవున 6 లేన్లతో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం చేపట్టనున్నారు. హైదరాబాద్ నగర అభివృద్ధి కోసం ఇందిరా పార్కు వద్ద కేటీఆర్ ఆమరణ దీక్ష చేయాలన్నారు. కేటీఆర్ చచ్చుడో అభివృద్ధికి నిధులు వచ్చుడో తేలే వరకు దీక్ష చేయాలని.. ఆయన దీక్షకు దిగితే మా కార్యకర్తలే కెటిఆర్ ను కంచె వేసి కాపాడుతారని సీఎం రేవంత్ అన్నారు. అంతకుముందు నగరంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భవన్ ప్రభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ..చదువుకుంటేనే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. చదువు మీద పెట్టేది ఖర్చు కాదు.. పెట్టుబడి అని చెప్పారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఆకునూరి మురళి లాంటి వారికి చదువుకుంటేనే గుర్తింపు, గౌరవం వచ్చాయన్నారు.కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదు.. ఒకసారి దొరల చేతిలో ఉంటే.. ఒకసారి దళితుల చేతుల్లో ఉంటుందన్నారు. దొరలకు ఇష్టం ఉన్నా లేకున్నా అసెంబ్లీలో గడ్డం ప్రసాద్ ను అధ్యక్షా అని పిలవాల్సిందేనన్నారు. బంజారాహిల్స్ లోని తెలంగాణ ప్రభుత్వం, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో... డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భవన్ ప్రారంభోత్సవంలో రేవంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన. .దేశంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఎన్నో సంస్కరణలకు కృషి చేశారని తెలిపారు. రాజకీయాల్లో ఉన్నంత కాలం ఆయన గాంధీ కుటుంబంతో, కాంగ్రెస్ పార్టీతో కొనసాగారని చెప్పారు. జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో అట్టడుగు వర్గాల అభ్యున్నతికి మా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గతంలో రెసిడెన్షియల్ స్కూల్స్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు విడివిడిగా ఉండేవని తెలిపారు రేవంత్. దళితులు, గిరిజనులు, బీసీ మైనార్టీలందరికీ ఒకేచోట ఇందిరమ్మ ఇండ్లు కేటాయించేలా అధికారులను ఆదేశించామన్నారు. ప్రతీ నియోజకవర్గంలో ఒకే క్యాంపస్ లో గురుకులాలన్నీ ఉండేలా ఏర్పాటు చేసి కులాల మధ్య అంతరాలు చెరిపేస్తామన్నారు. పైలట్ ప్రాజెక్టుగా కొడంగల్ లో శంకుస్థాపన చేశామన్నారు. చదువును ఎవరూ నిర్లక్ష్యం చేయొద్దు.. చదువే లక్ష్యంగా పెట్టుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని రేవంత్ రెడ్డి చెప్పారు.

## చెరువు శిఖంలో మల్లారెడ్డి అల్లుడి కాలేజీ

**దుండిగల్‌లో కూల్చివేసిన అధికారులు**

**హైదరాబాద్, మార్చి7(పీపుల్స్ మోటివేషన్) :**

మాజీ మంత్రి మల్లారెడ్డి అల్లుడు, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి కళాశాలకు చెందిన భవనాలను అధికారులు కూల్చివేశారు. హైదరాబాద్ శివారు దుండిగల్‌లోని చిన్న దామరచెరువు ఎఫ్‌టీఎల్ బఫర్ జోన్‌లో రాజశేఖర్‌రెడ్డికి చెందిన ఏరోనాటికల్, ఎంఎల్‌ఆర్‌ఐటీఎం కళాశాలలకు సంబంధించిన రెండు శాశ్వత భవనాలు, 6 తాత్కాలిక షెడ్ల కూల్చివేతలు ప్రారంభించారు. మొత్తం 8.24 ఎకరాల చెరువు (ఎఫ్‌టీఎల్ బఫర్ జోన్) ఆక్రమించి పార్కింగ్ కోసం రోడ్లు, భవనాలు నిర్మించినట్లు నీటిపారుదల శాఖ, రెవెన్యూ అధికారులు గతంలో గుర్తించారు. ఈ మేరకు వారం క్రితం యాజమాన్యానికి నోటీసులిచ్చారు. తాజాగా మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నీటిపారుదల, రెవెన్యూ, పోలీసు శాఖల ఆధ్వర్యంలో కూల్చివేతలు చేపట్టారు. దీన్ని అడ్డుకునేందుకు కొంత మంది విద్యార్థులు, కళాశాల సిబ్బంది అక్కడికి చేరుకున్నారు. వారికి అధికారులు సర్దిచెబుతున్నారు.

తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation

శుక్రవారం । మార్చి । 8 । 2024

జనరల్ న్యూస్ 03

# న్యాయవాద వృత్తిలో రాణించాలి-జడ్జి దివ్య

**పత్తికొండ, మార్చి 07 (పీపుల్స్ మోటివేషన్):-**

నూతనంగా న్యాయవాద వృత్తిలోకి వచ్చిన జూనియర్ న్యాయవాదులు న్యాయవాద వృత్తిలో రాణించి మంచి పేరు తీసుకురావాలని పత్తికొండ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి వి.దివ్య అన్నారు. గురువారం పత్తికొండ పట్టణంలోని కోర్టు ఆవరణలో ఉన్న బార్ అసోసియేషన్ కార్యాలయంలో పత్తికొండ పట్టణానికి చెందిన చాకలి సాంబశివ, పెద్దహుల్తి గ్రామానికి చెందిన రానేమ్మ లు అసోసియేషన్ అధ్యక్షులు కృష్ణయ్య ఆధ్వర్యంలో జూనియర్ న్యాయవాదులుగా సభ్యత్వం తీసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్జి దివ్య హాజరై మాట్లాడారు. న్యాయవాద వృత్తిలో రాణించాలనుకునే జూనియర్ న్యాయవాదులు ప్రతిరోజు కోర్టుకు హాజరై పద్ధతులు తెలుసుకోవాలని సూచించారు. వివిధ కేసులకు సంబంధించి సీనియర్ న్యాయవాదుల యొక్క సలహాలు, సూచనలు తీసుకోవాలని తెలియజేశారు. ప్రస్తుత టెక్నాలజీ తో వివిధ రకాల జడ్జిమెంట్లు, చట్టాలు, సెక్షన్ల గురించి తెలుసుకోవచ్చు అని వివరించారు. అనంతరం సీనియర్ న్యాయవాదులు నరసింహా చారి రమేష్ బాబు, నాగభూషణం రెడ్డి, బాల భాష లు న్యాయవాద వృత్తికి సంబంధించి పలు విషయాలు వివరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రంగస్వామి, సీనియర్, జూనియర్ న్యాయవాదులు మైరాముడు, గోపాల్ రెడ్డి, సత్యనారాయణ, ఈరన్న, అశోక్, మహేష్, దామోదరాచారి, భాస్కర్, నెట్టేకల్లు, రవి, వీరేష్, నాగరాజు, పవన్, రాజాక్, నాగభూషనం తదితరులు పాల్గొన్నారు.



# మాజీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఫైర్




**శిల్పా పేరు తొలగించిన అధికారులు**

**నంద్యాల, మార్చి 07 (పీపుల్స్ మోటివేషన్):-**

నంద్యాల పట్టణంలో మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా ఉన్న మూలన అబ్దుల్ కలాం ఆజాద్ స్థూపం ముందు స్థానిక ఎమ్మెల్యే వారి అనుచరులు శిల్పా పైలాన్ ను ఏర్పాటు చేయడంతో మాజీ మంత్రివర్యులు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ ఎం డి ఫరూక్ మాట్లాడుతూ చిన్న చిన్న రోడ్లు వేసుకుంటూ చిన్న చిన్న కల్వట్లు కట్టుకుంటూ ఏదో అభివృద్ధి మొత్తం మేమే చేశామన్నట్లు పెద్ద పెద్ద శిలాఫలకాలు వేసుకోవడం ఆ ఏరియాకు ఉన్నటువంటి ప్రాధాన్యతను కోల్పోయే విధంగా చేయడంతో ప్రభుత్వంపై మరియు అధికారుల పైన ఫరూక్ ఫైర్ కావడంతో స్పందించిన ప్రభుత్వం అధికారులు హుటాహుటిన శిల్పా పేరును తొలగించడం జరిగిందన్నారు. అలాగే ఫరూక్ మాట్లాడుతూ నంద్యాలలో రోడ్లు వైండింగ్ చేపించి మధ్యలో స్ట్రీట్ లైట్లు వేసింది తెలుగుదేశం హయాంలో అయితే వైఎస్ఆర్సిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత దానికి స్పైరల్ లైట్లు వేసి అభివృద్ధి మేమే చేశామని దానికి కూడా పెద్దపెద్ద శిలా పథకాలు వేసుకోవడం చాలా విడ్డూరమన్నారు అలా వేసుకోవాలనుకుంటే నా హయాంలో నేను ఎన్నో వేసుకునే వానిని కానీ ఆ అలవాటు నాకు లేదని మాజీమంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు.

# ఘనంగా మహిళా దినోత్సవం వేడుకలు



**డోన్, మార్చి 07 (పీపుల్స్ మోటివేషన్):**

నంద్యాల జిల్లా డోన్ పట్టణంలోని ఐసిడిఎస్ కేంద్రం లో ఐసిడిఎస్ సిడిపిఓ శంషాద్ బేగం ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు సివిల్ కోర్టు జడ్జ్ తంగామని, ప్రభుత్వ వైద్యురాలు రమ్య శిల్ప, ఇన్నర్ వీల్ క్లబ్ మాజీ అధ్యక్షురాలు సప్తశైల సుమిత్ర తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల కోసం అంతర్జాతీయ దినోత్సవం కేటాయించడం జరిగింది. మహిళలు అన్ని రంగాలలో ముందంజలో ఉండాలని ఒకరిపై ఆధారపడకుండా స్వశక్తితో ఎదగాలని సివిల్ జడ్జ్ తంగమని అన్నారు. డాక్టర్ రమ్య శిల్పా మాట్లాడుతూ కేంద్రం మహిళలకు సర్వైకల్ క్యాన్సర్ బారిన పడకుండా త్వరలో ఇంజక్షన్లను విడుదల చేయనున్నారు. వాటిని మూడు దఫాలుగా వేయించుకొని రోగాల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. అలాగే మహిళలు అందరూ ఇన్ఫోసిస్ సీఈఓ సుధామని, భారతదేశ రాష్ట్రపతి ద్రౌపతి ముర్మ లవలే ఉన్నత స్థాయిలకు ఎదగాలని చెప్పారు. తదనంతరం బేతంచెర్ల మండలానికి చెందిన సీతామహాలక్ష్మి 40 శ్లోకాలను వేగంగా చెప్పి లింక్ ఆఫ్ బుక్ రికార్డులో ఈ సంవత్సరం ఫిబ్రవరి నెలలో స్థానం దక్కించుకున్న సందర్భంగా చిన్నారిని అభినందించి శ్లోకాలను పాటించడం జరిగింది.

# వృద్ధాశ్రమంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవం



**డోన్, మార్చి 07 (పీపుల్స్ మోటివేషన్):-**

డోన్ పట్టణ వైయస్ నగర్ లో జాన ప్రభాకర్ నిర్వహిస్తున్న వృద్ధాశ్రమం నందు అంతర్జాతీయ మహిళల దినోత్సవం సందర్భంగా కేకు కట్ చేసి వృద్ధులకు శాలువాలతో ఘనంగా సన్మానించారు. జానప్రభాకర్ మాట్లాడుతూ... మహిళలను గౌరవించడం మన ధర్మము మహిళ అంటే చులకన చూస్తున్న సమాజంలో తల్లి చెల్లి అక్క వదిన పాత్రలు పోషిస్తూ మగవాని జీవితానికి ఆధారంగా ఉన్నారు. సమాజంలో తల్లులను పోషించలేక దిక్కుతోచని తల్లులు కడుపు చేత పట్టుకుని తిరుగుతున్నారు. అటువంటి వారిని అనాధనులను చేరదీసి దాతల సహాయ సహకారాలతో మేము మా వంతు సహాయము చేస్తున్నాము.

# మైదుకూరు నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

- **జనసేన అధినేత పిలుపు**
- **జనసేన అధినేతను కలిసిన పాశం లక్ష్మి నరసయ్య**
- **వచ్చే ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకెళ్లాలని పిలుపునిచ్చిన అధినేత పవన్**



**దువ్వూరు, మార్చి 07 (పీపుల్స్ మోటివేషన్):-**

మైదుకూరు నియోజక వర్గం లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని జనసేన పార్టీ మైదుకూరు నియోజకవర్గ నాయకులు పాశం లక్ష్మి నరసయ్యకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సూచించారు. ఈ మేరకు గురువారం మంగళగిరిలోని జన సేన పార్టీ ఆఫీస్ లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ని కలిసిన పాశం లక్ష్మి నరసయ్య పలు విషయాలపై చర్చించారు. నియోజక వర్గంలో పార్టీ బలోపేతం చేయడం పై పలు అంశాలపై అవగాహన మీటింగ్ జరిగింది. అధ్యక్షులు వారి ఆదేశాల ప్రకారం పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని , మిత్ర పక్షం అయిన తెలుగు దేశం పార్టీ విజయానికి కలిసి పని చేస్తామని పాశం లక్ష్మీ నరసయ్య తెలిపారు. వచ్చే ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు వెళ్ళాలని పవన్ కళ్యాణ్ సూచించారని చెప్పారు. వీరితో పాటు పవన్ కళ్యాణ్ ను కలిసిన వారిలో పాశం రామ మోహన్, జయరామ్, రమణ, శివ తదితరులు వెంట ఉన్నారు.

# న్యాయ సేవా సదన్ భవన్లో మహిళా దినోత్సవ వేడుకలు






**కర్నూలు, మార్చి 07 (పీపుల్స్ మోటివేషన్):-**

గురువారం కర్నూల్ నగరంలోని స్థానిక జిల్లా కోర్ట్ ఆవరణలో న్యాయ సేవా సదన్ భవన్లో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మార్చే 8న జరగబోయే మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి సిహెచ్ వెంకట నాగ శ్రీనివాసరావు, శాశ్వత లోక్ అదాలత్ ప్రజా ప్రయోజనాల సేవల సంస్థ అధ్యక్షుడు ఎం వెంకట హరినాథ్, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారి వెంకటలక్షుమ్మ, సిడబ్ల్యుసి కమిటీ చైర్మన్ జుబేదా బేగం, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మనోహర్ సెత్కుర్, సీఈఓ రమణ పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలనతో ఈ కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం మహిళా దినోత్సవ పురస్కరించుకొని మహిళల దినోత్సవం విశిష్టత, మహిళల యొక్క ప్రాముఖ్యతను వివరించారు, అలాగే మహిళలు నేటి సమాజంలో జరుగుతున్న అరాచకాలు దృష్టిలో ఉంచుకొని ఎల్లప్పుడూ జాగ్రత్తగా ఉండాలని, అలాగే మహిళలు అన్ని రంగాల్లో ముందడుగు వేస్తే దేశం ఎంతగానో పురోగతి సాధిస్తుందని అన్నారు. అనంతరం వివిధ క్రీడాంశాలలో పోటీలలో గెలుపొందిన మహిళలకు బహుమతులను అంద జేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన మహిళా అధికారులు, మహిళా ఉద్యోగస్తులు, వివిధ రంగాల్లో పనిచేసే మహిళలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ ఉద్యోగుల వేతనాలు చెల్లించండి

**యూనియన్ జిల్లా నేత జయప్రకాశ్**

**జోగులాంబ గద్వాల, మార్చి 07 (పీపుల్స్ మోటివేషన్):-**

తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖలో నేషనల్ హెల్త్ స్కీమ్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల 4నాలుగు నెలల వేతనాలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఐ ఎన్ టి యు సి జోగుళాంబ గద్వాల్ జిల్లా ప్రెసిడెంట్ జయప్రకాశ్ తెలిపారు. గత నాలుగు నెలలుగా జీతాలు లేక నానా ఇబ్బందులకు గురవుతున్నారని అప్పులు చేసుకొని విధులకు హాజరవుతున్నారు అని ఆయన అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యం తో తెలంగాణ రాష్ట్రం లో 17384మంది కాంట్రాక్టు ఉద్యోగులు పనిచేస్తున్నారని ఆయన చెప్పారు. గత నాలుగు నెలలుగా జీతాలు లేక పేద,మధ్యతరగతి ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు విడుదల చేయకపోవడం వల్లనే వీరి జీతాలు ఆగిపోయాయని ఆయన తెలిపారు. నేషనల్ హెల్త్ స్కీమ్ క్రింద కాంట్రాక్టు, పద్ధతిన మెడికల్ ఆఫీసర్స్ 685, ఏ ఎన్ ఎమ్ లు 1182, డి ఇ ఓ లు 637, నర్స్ ప్రాక్టీస్ నర్ మిడ్ వైఫ్స్ 322, ఆయుష్ ఫార్మసిస్ట్ 268, సెకండ్ ఏ ఎన్ ఎమ్ లు 4000, ఆయుష్ సపోర్ట్ స్టాఫ్ 325, స్టాఫ్ నర్సెస్ 2708, అడ్మినిస్ట్రేటర్ స్టాఫ్ 394, ఫైనాన్స్ 94, సపోర్ట్ స్టాఫ్ 1418, పారా మెడికల్ 749, లాబ్ టెక్నీషియన్ 585, ఆయుష్ మెడికల్ ఆఫీసర్ 315,ఎమ్ ఎల్ హెచ్ పి అండ్ సి హెచ్ ఓ 2953, స్పెషలిస్ట్ 300, ఫార్మసీ స్ట్ 111వివిధ విభాగాలలో 17384మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని ఆయన వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మరియు వైద్యఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహులు స్పందించి పెండింగ్ ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని జిల్లా ప్రెసిడెంట్ జయప్రకాశ్ విజ్ఞప్తి చేశారు.

# అగ్నిప్రమాదంలో గుడిసె దగ్ధం

**మంటలలో కాలుతున్న గుడిసె**

**నంద్యాల/రుద్రవరం, మార్చి07(పీపుల్స్ మోటివేషన్) :**



మండల పరిధిలోని రెడ్డిపల్లె దళిత కాలనీలో గురువారం సంభవించిన అగ్నిప్రమాదంలో గుడిసె దగ్ధమైంది. ఈ ప్రమాదంలో గ్రామానికి బిజ్జం మాధవి కి చెందిన గుడిసెలో ప్రమాదవశాత్తు మంటలు వ్యాపించి గుడిసె పూర్తిగా దగ్ధమైనట్లు గ్రామస్తులు తెలిపారు. ప్రమాదంలో దాదాపు రూ1 లక్ష విలువచేసే వంట సామాగ్రి, దుస్తులు, దాన్యపు బస్తాలు పూర్తిగా కాళీ బూడిద అయ్యాయన్నారు. గ్రామస్తులు సకాలంలో స్పందించి మంటలు పూర్తిగా ఆర్పివేశారు. రెవెన్యూ అధికారులు దద్దమైన గుడిసెను పరిశీలించి బాధితురాలకు ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్తులు కోరారు.

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation


## మేం సిద్ధం - మా బూత్ సిద్ధం



**దేవనకొండ, మార్చి 07 (పీపుల్స్ మోటివేషన్) :**

దేవనకొండమండలంలో కరివేముల మేము సిద్ధం-మా బూత్ సిద్ధం కార్యక్రమాన్ని ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా ఆలూరు వైకాపా నియోజకవర్గ ఇన్చార్జి సోదరుడు బుసినే. వెంకటేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.... దేవనకొండ మండల పరిధిలోని కరివేముల గ్రామాల్లో పర్యటించి బూత్ కన్వీనర్, బూత్ కో కన్వీనర్, బూతు కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. అలాగే ఆ కమిటీ ద్వారా ప్రజల్లోకి నేరుగా ప్రతి ఇంటికి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న పథకాలను సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు గృహసారథులు తోపాటు బూత్ కమిటీ సభ్యులు కూడా ప్రతి ఇంటి దగ్గరికి వెళ్లి వివరించి మళ్లీ జగన్మోహన్ రెడ్డి ని సీఎం చేసుకోవాలని సూచించారు. విరుపాక్షిని ఎమ్మెల్యేగా గెలిపించే దిశగా ముందడుగు వేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ తపాల శ్రీనివాసులు, జేసీఎస్ కన్వీనర్ రాజా రెడ్డి, సర్పంచ్ ఎల్కే శ్రీను, వడ్డె ఉరుకుందు, గుడిమిరాళ్ల సుధాకర్ నాయుడు, చిన రెడ్డి, జనార్ధన్, సాయి, తరుణ్, రవి ఆయా గ్రామాల వైసిపి సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, సచివాలయం కన్వీనర్లు గృహ సారాదులు, వాలంటీర్స్ పాల్గొన్నారు.

## ఏపీకి సీఎం జగన్ రెడ్డి కావాలి....మేము-సిద్ధం



**వెల్దుర్తి/ కర్నూలు, మార్చి 07 (పీపుల్స్ మోటివేషన్):-**

మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి ఆదేశాల మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సీఎం గా ఉండాలని అందుకు మేము సిద్ధం అనే కార్యక్రమాన్ని వైకాపా యువ నాయకులు కంగాటి రామ్మోహన్ రెడ్డి, జడ్పిటిసి సుంకన్న, పట్టణ కన్వీనర్ వెంకట్ నాయుడులు నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామపంచాయతీలకు చెందిన పోలింగ్ బూత్ కన్వీనర్లు మరియు సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు వైఎస్ఆర్సిపి నాయకులతో వారు మాట్లాడుతూ పోలింగ్ బూతులకు సంబంధించిన అధ్యక్షులు, బూత్ కోర్ కమిటీ సభ్యులు, తమ పోలింగ్ బూతు పరిధిలోని వాలంటీర్లు మరియు గృహ సారథులతో కలిసి కనీసం 60% ఓటు షేర్ సాధించేలా వ్యూహాన్ని రచించుకోవాలని జడ్పిటిసి సుంకన్న అన్నారు. అదేవిధంగా ప్రజలకు సంక్షేమ పథకాలపై మరోసారి ప్రత్యేక దృష్టి పెట్టి గడిచిన 5 ఏళ్లలో పార్టీలకతీతంగా ఏలాంటి వివక్ష లేకుండా అన్ని సంక్షేమ పథకాలు మరియు ప్రయోజనాలను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలన్నింటిని ప్రతి గడపగడపకు వెళ్లి లబ్ధిదారులకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామ పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు, వైఎస్ఆర్సిపి నాయకులు నర్సాపురం కృష్ణారెడ్డి, మదార్ పురం వెంకట్రామిరెడ్డి, కలుగొట్ల రామాంజనేయులు, డీలర్ శ్రీను, బిటి నాయుడు, వెంకటేశ్వర్ రెడ్డి, సోమన్న,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన నూతన ధ్వజస్తంభ విగ్రహ ప్రతిష్ట వేడుకలు

- ధ్వజస్తంభ ప్రతిష్ట నిర్వహిస్తున్న ఆలయ నిర్వాహకులు

**నంద్యాల/రుద్రవరం, మార్చి 07 (పీపుల్స్ మోటివేషన్):**



మండల పరిధిలోని ఆలమూరు గ్రామంలో కొలువైన లక్ష్మీదేవి, చెన్నకేశవ ,లక్ష్మీ నరసింహ స్వామి ధ్వజ స్తంభ విగ్రహ ప్రతిష్ట వేడుకలు గురువారం ఘనంగా ముగిశాయి. ఆలయ కార్య నిర్వహణ అధికారి సాయి జయచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో మండల సచివాలయ కన్వీనర్ పాణ్యం నాగేష్, సర్పంచ్ పాణ్యం లక్ష్మీదేవి, దేవాలయ కమిటీ చైర్మన్ శూలం ప్రభాకర్ తదితరులు భక్తిశ్రద్ధలతో ధ్వజస్తంభ విగ్రహ ప్రతిష్ట వేడుకల్లో పూజలు నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ట వేడుకల్లో భాగంగా ఎమ్మెల్యే గంగుల బ్రీజేంద్ర రెడ్డి, రాష్ట్ర నీటిపారుదల శాఖ సలహాదారు గంగుల ప్రభాకర్ రెడ్డి, పుట్టాలమ్మ క్షేత్రం చైర్మన్ గంగుల మనోహర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గంధం వీర రాఘవరెడ్డి, వైసీపీ నాయకులు పాణ్యం చంద్ర, మాజీ సర్పంచ్ జయరాముడు, పలువురు వైసిపి నాయకులు కార్యకర్తలు ధ్వజస్తంభ విగ్రహ ప్రతిష్ట వేడుకల్లో పాల్గొన్నారు.

# అధిష్టానం ఆదేశిస్తే డోన్ ఎమ్మెల్యేగా పోటీ చేస్తా : గార్లపాటి మద్దిలేటి స్వామి





**డోన్, మార్చి 07 (పీపుల్స్ మోటివేషన్) :**

రాష్ట్రవ్యాప్తంగా వివిధ పార్లమెంట్ అసెంబ్లీ నియోజకవర్గాలకు కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేయడానికి అప్లై చేసుకున్న అభ్యర్థులతో విజయవాడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి తో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నంద్యాల పార్లమెంటులోని డోన్ అసెంబ్లీ నియోజకవర్గానికి తమ పేరును పరిశీలించాలని, చిన్న మల్కాపురం గ్రామానికి చెందిన ఉన్నత విద్యావంతుడైన డాక్టర్ గార్లపాటి మద్దిలేటి స్వామి అభ్యర్థిత్వాన్ని పరిశీలన చేయవలసిందిగా విన్నవించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో 2006లో చిన్న మల్కాపురం ఎంపీటీసీగా పోటీ చేసి ఓడిపోయినప్పటికీ, మరల 2014లో డోన్ మండల జడ్పిటిసిగా కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసి ఓడిపోయినప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని కార్యకర్తగా నంద్యాల పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు జె.లక్ష్మీనరసింహ యాదవ్ సలహా మేరకు నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా (ఆర్గనైజేషన్), మరియు డోన్ నియోజకవర్గం సమన్వయకర్తగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీని డోన్ నియోజకవర్గంలో వివిధ గ్రామాలలో ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలకు తెలియజేస్తూ, పార్టీ అభివృద్ధికి కృషి చేయడం జరిగింది కావున ఎన్నో సంవత్సరాలుగా సొంత ఖర్చులతో కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తూ,జండా మోసి నీతి నిజాయితీగా పని చేసి,వివిధ కార్యక్రమాలను చేసి ప్రజల్లోకి తీసుకెళ్లిన నా అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని అధ్యక్షుల వారికి విన్నవించుకోవడం జరిగింది.

# పత్తికొండ నియోజకవర్గంలో నిజం గెలవాలి కార్యక్రమం





**క్రిష్ణగిరి/ కర్నూలు, మార్చి 07 (పీపుల్స్ మోటివేషన్):-**

రాష్ట్రంలో కొనసాగుతున్న అరాచక పాలన త్వరలో ముగుస్తుందని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. గురువారం క్రిష్ణగిరి మండలంలోని ఎస్ హెచ్ ఎర్రగుడి గ్రామంలో నిజం గెలవాలి అనే కార్యక్రమంలో నారా భువనేశ్వరి పాల్గొన్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను అక్రమంగా పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపారు అని ఆవేదనకు గురై చనిపోయిన ఎస్ హెచ్ ఎర్రగుడి గ్రామానికి చెందిన పింజరి సుభాన్ గుండెపోటుతో హఠాత్ మరణం చెందిన విషయం విధితమే ఈ సందర్భంగా మాజీ నారా భువనేశ్వరి పరామర్శించి కుటుంబానికి రూ 3 లక్షల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా నారా భువనేశ్వరి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఏ తప్పు చేయకపోయినప్పటికీ వైసిపి అరాచక ప్రభుత్వం అక్రమంగా కేసులు నమోదు చేసి, జైలు కు పంపడం జరిగిందన్నారు. అందువల్ల ఈ ప్రభుత్వానికి ప్రజలు త్వరలోనే బుద్ధి చెబుతారని ఆమె అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీకి ప్రజలు పట్టం కట్టాలని ఆమె కోరారు. రాష్ట్రంలో 20 సంవత్సరాల అభివృద్ధి వెనక కు వెళ్లిందని ఆమె ఆవేదన చెందారు. నిరుద్యోగులకు ఉపాధి లేక అనేక ఇబ్బందులు గురవుతున్నారన్నారు. అలాగే వ్యవసాయ కూలీలు, కార్మికులు కూడా ప్రభుత్వం పెంచిన నిత్యవసరదారులకు అనేక ఇబ్బందులు గురవుతున్నారన్నారు. ప్రభుత్వ ఉద్యోగులను కూడా ఈ అరాచక ప్రభుత్వం ఇబ్బందుల కు గురిచేస్తుందన్నారు. అంతేకాక ప్రభుత్వ ఉద్యోగులు దాచుకున్న డబ్బు కూడా ఈ ప్రభుత్వం తీసుకోవడం జరిగిందని ఆమె ఆవేదన చెందారు. అందువల్ల ఈ వైకాపా అరాచక ప్రభుత్వాన్ని ప్రజలు సాగ పంపినందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆమె తెలిపారు. త్వరలో జరుగుతున్న శాసనసభ పార్లమెంట్ ఎన్నికలలో టిడిపి కార్యకర్తలు, నాయకులు సైనికులు గా పనిచేసి టిడిపిను గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు బిటి నాయుడు, టిడిపి పత్తికొండ ఎమ్మెల్యే అభ్యర్థి కే ఈ శ్యాం కుమార్, మాజీ జెడ్పీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు, శాలివాహన మాజీ ఫెడరేషన్ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, మాజీ జెడ్పిటిసి వరలక్ష్మి, క్రిష్ణగిరి మండల టిడిపి అధ్యక్షుడు మర్రి శ్రీరాములు యు గురుస్వామి మండల తెలుగు యువత , అధ్యక్షుడు రఫీ మాదాపురం ఎల్వి ప్రసాద్ ఆలంకొండ నబి సాహెబ్ క్రిష్ణగిరి దామోదర్ నాయుడు అమక తాడు వీరభద్రం ఎస్ హెచ్ ఎర్రగుడి టిడిపి నాయకులు సి సుంకన్న సురేందర్ రెడ్డి దావూద్ క్రిష్ణగిరి ఎస్ అబ్దుల్ జ్యోతిగౌడ్ బి చంద్ర బి కృష్ణ పి సురేష్ సుదర్శనం నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరు వెనకబాటుకు కాంగ్రెస్, టిడిపిలే కారణం

- చంద్రబాబు పాపాలు, కాంగ్రెస్ లోపాలే శాపాలు
- పెండింగ్ ప్రాజెక్టులను రన్నింగ్ ప్రాజెక్టులు చేసిన కెసిఆర్
- రేవంత్ తీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే హరీష్ రావు

**సంగారెడ్డి, మార్చి7(పీపుల్స్ మోటివేషన్) :**

మహబూబ్‌నగర్ వెనుకబాటుతనానికి నాటి టీడీపీ, కాంగ్రెస్ పాలనే కారణమని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. సీఎం రేవంత్ తిట్టాల్సి వస్తే తన గురువు చంద్రబాబును తిట్టాలని, కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను నిందించాలన్నారు. చంద్రబాబు పాపాలు, కాంగ్రెస్ పార్టీ లోపాలు పాలమూరు పాలిట శాపాలుగా మారాయని విమర్శించారు. పాలమూరు వేదికగా సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండించారు. సంగారెడ్డిలో పార్టీ నాయకులతో కలిసి హరీశ్ రావు మీడియాతో మాట్లాడారు. పాలమూరు వలసలకు కారణం టీడీపీ, కాంగ్రెస్‌లేనన్నారు. గత పార్టీలు ప్రాజెక్టుల పేర్లు మార్చారు తప్ప పనులు పూర్తి చేయలేదని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో పాలమూరు ప్రాజెక్టులను పెండింగ్ ప్రాజెక్టులుగా మార్చారని విమర్శించారు. ఆ పెండింగ్ ప్రాజెక్టులను కేసీఆర్ రన్నింగ్ ప్రాజెక్టులు గా మార్చారని చెప్పారు. పాలమూరును పచ్చబడేలా చేసింది కేసీఆరేనని స్పష్టం చేశారు. పాలమూరుకు మళ్లీ వలసలు తిరిగొచ్చాయన్నారు. 2014కు ముందు పాలమూరు ఎలా ఉండేది.. ఇప్పుడెలా ఉందని ప్రశ్నించారు. పాలమూరును ఆనాడు చంద్రబాబు దత్తత తీసుకున్నారని, పదేండ్లు అధికారంలో ఉన్నా చంద్రబాబు పాలమూరుకు చేసిందేమీ లేదన్నారు. పాలమూరు కరువుతో కాంగ్రెస్, టీడీపీలు రాజకీయాలు చేశాయని విమర్శించారు. తాము పాలమూరు ప్రాజెక్టుకు అనుమతులు సాధించామని, కాలువలు తవ్వాలని ప్రభుత్వానికి సూచించారు. పోతిరెడ్డిపాడు నుంచి వైఎస్ రాజశేఖర్ రెడ్డి నీళ్లు తీసుకెళ్తుంటే రేవంత్ మాట్లాడలేదని విమర్శించారు. నాడు జలయజ్ఞాన్ని ధనయజ్ఞంగా మార్చారని ఆరోపించారు. 30 ఏండ్లలో కల్వకుర్తి ఆయకట్టు కిద 13 వేల ఎకరాలకు నీళ్లిచ్చారని, బీఆర్ఎస్ హయాంలో అదే కల్వకుర్తి కింది 3 లక్షల 7 వేల ఎకరాలకు సాగునీరు అందించామని చెప్పారు. నెట్టంపాడు కింద ఆనాడు 2700 ఎకరాలకు నీరివ్వగా, మహబూబ్ నగర్ జిల్లాలో తారు 6 లక్షల 50 వేల ఎకరాలకు నీళ్లిచ్చామని తెలిపారు. కాంగ్రెస్, టీడీపీ హయాంలో పాలమూరు నుంచి ప్రజలు వలసలు వెళ్లారని, కేసీఆర్ పాలనలో వలసలు వెళ్లిన ప్రజలు పాలమూరుకు తిరిగి వచ్చారని చెప్పారు. సాగు, తాగునీరు, విద్య, వైద్య రంగాల్లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాను ముందుకు తీసుకెళ్లామన్నారు. ఉమ్మడి పాలనలో ఒక్క మెడికల్, నర్సింగ్ కాలేజీ ఇవ్వలేదని, కానీ తాము పాలమూరు జిల్లాలో ఐదు మెడికల్ కాలేజీలు, టీచింగ్ దవాఖానలు ఇచ్చామని గుర్తుచేశారు. సీఎం రేవంత్ రెడ్డి తన పౌరుషాన్ని పాలనలో చూపెట్టాలని ఎద్దేవాచేశారు. ఇంకా ప్రతిపక్షంలో ఉన్నట్టే నోటికొచ్చినట్టు మాట్లాడొద్దని సూచించారు. కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని హితవుపలికారు. కేసీఆర్ కిట్లు తెస్తే.. రేవంత్ రెడ్డి తిట్లలో పోటీ పడుతున్నారని విమర్శించారు. తన ఎత్తు గురించి కూడా రేవంత్ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, తాను కూడా ఆయన ఎత్తు గురించి మాట్లాడగలనని.. కానీ తనకు విలువలు ఉన్నాయని చెప్పారు. ఎవరెంత ఎత్తు ఉన్నారో ప్రజలకు అవసరం లేదని వెల్లడించారు.

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

శుక్రవారం । మార్చి । 8 । 2024



# చంద్రబాబు పేరు చెబితే మోసాలు, వంచనలే






- **మేనిఫెస్టోను చెత్తబుట్టలో పడేసిన వ్యక్తి చంద్రబాబు**
- **చంద్రబాబును నమ్మడమంటే కాటేసే పామును నమ్మడమే**
- **వివాహ వ్యవస్థకే మచ్చగా దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్**
- **కార్లను మార్చినట్లు భార్యలను మార్చేస్తాడు**
- **అనకాపల్లి సభలో ఏకిపారేసిన సిఎం జగన్**
- **చేసిన మంచిని గుర్తుంచుకోవాలని మహిళలకు వినతి**

**అనకాపల్లి, మార్చి7(పీపుల్స్ మోటివేషన్) :**

చంద్రబాబు పేరు చెబితే మోసాలు, వంచనలే గుర్తొస్తాయని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దుయ్యబట్టారు. చంద్రబాబు పేరు చెబితే పొదుపు సంఘాలకు చేసిన దగా గుర్తొస్తుందన్నారు. దత్తపుత్రుడి పేరు చెబితే వివాహ వ్యవస్థకే మచ్చగా గుర్తొస్తాడు. కార్లను మార్చినట్లు భార్యలను మార్చేస్తాడంటూ పవన్ కళ్యాణ్‌పై సీఎం ధ్వజమెత్తారు. వీరద్దరూ కలిసి 2014లో వాగ్దానాలు ఇచ్చి మోసం చేశారు. బ్యాంకుల్లో పెట్టిన బంగారం విడిపిస్తానంటూ దగా చేశారంటూ సీఎం జగన్ నిప్పులు చెరిగారు. 2014లో ఒక్క వాగ్దానం అయినా చంద్రబాబు అమలు చేశాడా?. మేనిఫెస్టోను చెత్తబుట్టలో పడేసిన వ్యక్తి చంద్రబాబు. పండంటి బిడ్డ పథకం పేరుతో మోసం చేశారు. కాల్‌మనీ సెక్స్ రాకెట్‌ను నడిపించిన ప్రభుత్వం చంద్రబాబుది. చంద్రబాబును నమ్మడం అంటే కాటేసే పామును నమ్మడమే. వీరిని నమ్మడం అంటే తినేసే పులిని ఇంటికి తెచ్చుకోవడమే. చంద్రబాబు పేరు చెబితే గుర్తొచ్చే పథకం ఒక్కటీ లేదు. ఎన్నికలు వచ్చినప్పుడే చంద్రబాబుకు బీసీలు గుర్తొస్తారు. బీసీలకు చంద్రబాబు చేసింది సున్నా రాబోయే రోజుల్లో మరిన్ని అబద్దాలు చెబుతారు. కేజీ బంగారం, ప్రతీ ఇంటికీ బెంజ్‌కారు ఇస్తామంటారు. చంద్రబాబు, దత్త పుత్రుడు కలిసి మేనిఫెస్టో పేరుతో మోసం చేస్తారు. రాబోయే రోజుల్లో మరిన్ని అబద్దాలు చెబుతారని అంటూ సీఎం ధ్వజమెత్తారు. అనకాపల్లి జిల్లా పిసినికాడలో 'వైఎస్సార్ చేయూత' నాలుగో విడత నిధులను బటన్ నొక్కి సీఎం జగన్ విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఎం బహిరంగ సభలో మాట్లాడుతూ ఈ చిక్కటి చిరునవ్వుల మధ్య నా అక్కచె÷-లలెమ్మల ప్రేమానురాగాలు, ఆప్యాయతల మధ్య ఈరోజు ఒక మంచి కార్యక్రమం జరుపుతున్నాం. అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి ముందు రోజున నా అక్కచెల్లెమ్మల ఆత్మగౌరవానికి, ఆర్థిక సాధికారతకు అత్యధిక ప్రాధాన్యమిస్తూ ఈ 58 నెలల పరిపాలనలో ప్రతి అడుగూ నా అక్కచె÷-లలెమ్మలకు తోడుగా ఉంటూ ఈరోజు ఆ అడుగుల్లో భాగంగా వైయస్సార్ చేయూత కార్యక్రమాన్ని మీ అందరిక సమక్షంలో అనకాపల్లి నుంచి శ్రీకారం చుడుతున్నాం. భారతదేశ చరిత్రలోనే, ఉన్న 28 రాష్ట్రాల్లో అక్కచెల్లెమ్మల సాధికారత పట్ల ఇంతటి చిత్తశుద్ధి చూపించిన ప్రభుత్వం దేశంలోనే ఎక్కడా లేదు. ఒక్క మీ బిడ్డ ప్రభుత్వం అని చెప్పడానికి గర్వపడుతున్నానని అన్నారు.మహిళా పక్షపాత ప్రభుత్వంగా, ఆ పదానికి అర్థం చెబుతూ ఈ 58 నెలల పాలన తర్వాత వైయస్సార్ చేయూత కార్యక్రమం 4వ విడత నిధుల్ని 45-60 సంవత్సరాల మధ్య వయసున్న నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనార్టీ అక్కచెల్లెమ్మలకు అందించే ఈ కార్యక్రమానికి మరో 14 రోజులపాటు ఒక పండుగ వాతావరణంలో ప్రజా ప్రతినిధులందరూ పాలు పంచుకుంటూ మంచి చేసే కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జరిగిన మంచి, వారి జీవితాలు ఎలా బాగుపడ్డాయి అన్న కథలు ప్రతి సచివాలయంలో, ప్రతి మండలంలో ప్రతి ఒక్కరూ చర్చించుకొనేలా, స్ఫూర్తిదాయకమయ్యేలా పండుగ వాతావరణంలో ప్రతి ఒక్కరు మైకు పట్టుకుని మాట్లాడాలని కోరుతున్నానని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా కనీసం ఆలోచన చేయడానికి కూడా ధైర్యం చేయలేదు. నా అక్కచెల్లెమ్మల చేతుల్లో ఏ డబ్బు పెట్టినా కూడా ఆ కుటుంబాలన్నీ బాగుపడతాయని మనస్ఫూర్తిగా వారి గురించి ఆలోచన చేసి,క్రమం తప్పకుండా ప్రతి ఏటా రూ.18750 చేతిలో పెడుతూ, నాలుగేళ్లలో ఏకంగా 75000 ఆర్థిక సాయం చేస్తానని మాట ఇచ్చాను. ఇదే జిల్లా మాడుగుల నియోజకవర్గం, కె.కోటపాడులో ఇదే చేయూత అనే కార్యక్రమం గురించి చెప్పా. ఈరోజు చెప్పిన ఆ మాటను నెరవేర్చుకుంటూ మొత్తం నాలుగో విడత కూడా 75 వేలుగా ఇచ్చే కార్యక్రమానికి ఇదే అనకాపల్లి జిల్లాలోనే చేస్తున్నామని చెప్పడానికి సంతోషపడుతున్నానని జగన్ అన్నారు. ఒక్క వైయస్సార్ చేయూత ద్వారా ఏకంగా 75000 పెట్టినట్లయింది. వైఎస్సార్ చేయూత అనే ఒక్క పథకం ద్వారా ఈ 58 నెలల కాలంలోనే 33,14,916 మంది నా అక్కచె÷-లలెమ్మలకు మొత్తంగా రూ.19,189 కోట్లు నేరుగా ఖాతాల్లోకి పంపించినట్లయింది. ఎక్కడా లంచాలు లేవు, ఎక్కడా వివక్ష లేదు. నేరుగా మీ బిడ్డ బటన్ నొక్కుతున్నాడు. నా అక్కచె÷-లలెమ్మల కుటుంబాల ఖాతాల్లోకి నేరుగా డబ్బులు వెళ్తున్నాయి. ?నా అక్కచె÷-లలెమ్మలకు ఒక మంచి తమ్ముడిగా, మంచి అన్నగా దేవుడు నాకు ఇంత గొప్ప అవకాశం ఇచ్చినందుకు దేవుడికి రుణపడి ఉంటాను. ఈ చేయూత పథకం ద్వారా మొత్తం 33,14,906 మంది నా అక్కచెల్లెమ్మలకు ప్రయోజనం పొందితే, వారిలో నవరత్నాల పథకాల ద్వారా ఇదే అక్కచెల్లెమ్మలు మరో రూ.29,588 వేల కోట్లు లబ్ధి పొందారు. ప్రతి అడుగూ కూడా మీ బిడ్డ ప్రభుత్వం మహిళా పక్షపాత ప్రభుత్వంగా, వాళ్ల కుటుంబాలకు మంచి జరగాలని ఈ 58 నెలల కాలంలో ఆలోచన చేస్తూ విద్యాపరంగా, ఆర్థికపరంగా, సామాజిక పరంగా, రాజకీయ పరంగా, జెండర్ పరంగా, భద్రతపరంగా వారందరి సాధికారత లక్ష్యంగా గొప్పగా అడుగులు వేశాం అని అన్నారు. వారు బాగుండాలని రాజకీయ సాధికారత కల్పిస్తూ, నామినేషన్ పోస్టులు, కాంట్రాక్టులు, 50 శాతం చట్టం చేసి ఇచ్చిన తొలి ప్రభుత్వం మీ బిడ్డ ప్రభుత్వం. మంచి అన్నగా, తమ్ముడిగా స్కూళ్ల రూపురేఖలు మీ బిడ్డ మారుస్తాడు. అమ్మ ఒడి అనే పథకం తీసుకొచ్చి ఏకంగా 53 లక్షల మంది తల్లులకు ప్రతి ఏటా రూ.15,000 ఇస్తూ అండగా నిలబడిన ప్రభుత్వం. గతంలో ఎన్నడూ జరగని విధంగా పూర్తి ఫీజులు కడుతూ, పిల్లల చదువులు ఇబ్బంది పడకూడదు, పెద్ద చదువులు చదవాలని, ఏ తల్లీదండ్రీ అప్పులపాలయ్యే పరిస్థితి రాకూడదు ..పిల్లల తలరాతలు మారుతాయనే ఆలోచన చేసి జగనన్న విద్యాదీవెనతో పూర్తి ఫీజురీయింబర్స్ మెంట్, జగనన్న వసతి దీవెనమొదలు కల్యాణమస్తు, షాదీ తోఫా వరకు ప్రతి పథకంలోనూ పిల్లలు బాగా చదవాలని, ప్రోత్సహిస్తూ ప్రతి రూపాయినీ అకౌంట్లలోకే నేరుగా జమ చేస్తూ తోడుగా నిలబడ్డ ప్రభుత్వం రాష్ట్రంలో ఎప్పుడూ జరగలేదన్నారు. సొంతిల్లు లేని పేదింటి అక్కచెల్లెమ్మల పేరుమీద కేవలం ఈ నాలుగు సంవత్సరాల్లోనే ఏకంగా 31 లక్షల ఇళ్ల స్థలాలు అందజేసిన ప్రభుత్వం కూడా మీ బిడ్డ ప్రభుత్వమే. ఇందులో 22 లక్షల ఇళ్లు నిర్మిస్తున్న ప్రభుత్వం కూడా దేశ చరిత్రలో ఎప్పుడూ జరగని విశేషం అన్నారు. చంద్రబాబు ప్రభుత్వంలో ఇలా ఇళ్ల స్థలాలుగా కనీసం ఒక్కరికంటే ఒక్కరికైనా ఒక్క సెంటైనా ఇచ్చింది సున్నా. కట్టింది అరకొర ఇళ్లు. ప్రతి గ్రామ, వార్డు సచివాలయంలో ఓ మహిళా పోలీసును, నా అక్కచె÷-లలెమ్మలకోసం నియమించాం. ఒక దిశ యాప్, దిశ పోలీస్ స్టేషన్లు, దిశ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు.. ఇలా వ్యవస్థ నెలకొల్పింది మీ బిడ్డ ప్రభుత్వమే. లక్షాధికారులైన మహిళల జాబితాలో భారతదేశంలోనే ఆంధ్రరాష్ట్రం ప్రథమ స్థానంలో ఉందని ఈ మధ్య కాలంలో కేంద్ర ప్రభుత్వ గణాంకాలు కూడా చెబుతున్నాయి. మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీనీ ఏకంగా 99 శాతం హామీలను అమలు చేసి ఆశీస్సులు కోరుతున్న ప్రభుత్వం ఎక్కడైనా ఉందంటే మీ బిడ్డ ప్రభుత్వం మాత్రమే అని జగన్ అన్నారు. రేపు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈరోజు చేస్తున్న ఈ కార్యక్రమం మహిళా పక్షపాత ప్రభుత్వంగా ఈ 58 నెలల్లో ఏం చేశామో మీ అందరి ముందూ ఉంచడం జరిగింది. ఇదీ మీ ప్రభుత్వం అన్నది ఎప్పుడూ గుర్తుపెట్టుకోమని అడుగుతున్నా అని అన్నారు. చంద్రబాబు దత్తపుత్రుడు ఇద్దరూ కలిసి పోజులు ఇస్తూ మేనిఫెస్టో మీ ఇంటికి పంపిస్తారు. ఎవరి వల్ల మంచి జరిగింది, ఎవరు మంచి చేస్తారు, ఎవరు మాట మీద నిలబడతారు, ఎవరికి విశ్వసనీయత ఉంది అన్నది మాత్రం మర్చిపోవద్దని మీ అందరికీ తెలియజేస్తున్నా అని జగన్ తెలిపారు.

# మతోన్మాది బిజెపి ప్రభుత్వాన్నిగద్దె దించాలి

- **నిరంకుశ వైసీపి ప్రభుత్వాన్ని ఓడించాలి**
- **సిపిఎం ఎన్నికల విస్తృతస్థాయి సమావేశంలో నేతల పిలుపు**

**కురుపాం, మార్చి7(పీపుల్స్ మోటివేషన్) :**

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మతోన్మాది బిజెపి ప్రభుత్వాన్నిగద్దె దించాలని, బిజెపికి వంతపాడే టిడిపి-జనసేన, నిరంకుశ వైసీపి ప్రభుత్వాన్ని ఓడించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి. తులసీదాస్ పిలుపునిచ్చారు. గురువారం నియోజకవర్గ కేంద్రమైన కురుపాం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.అవినాష్ ఆధ్వర్యంలో సిపిఎం ఎన్నికల విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి.తులసీదాస్ పాల్గొని మాట్లాడుతూ.. కురుపాం నియోజకవర్గంలో సిపిఎం గిరిజన, పేద, బడుగు బలహీన వర్గాల ప్రజల పక్షాన పోరాడి వారి హక్కులను సాధించిందన్నారు. అంతేకాకుండా నిరంతరం వారితో ఉంటూ వారి పక్షాన పోరాడుతూనే ఉంటుందన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా సిపిఎంకు ప్రజలు మద్దతిస్తూనే ఉంటారన్నారు. గతంలో ఈ నియోజకవర్గంలో ఒకసారి సిపిఎం అభ్యర్థి గెలుపొందాడని గుర్తు చేశారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కురుపాం నియోజకవర్గం నుండి సిపిఎం అభ్యర్థిని ఎన్నికల బరిలో దించుతామన్నారు. ప్రజలందరూ సంపూర్ణంగా మద్దతిచ్చి గెలిపించాలని కోరారు. మతోన్మాద సిద్ధాంతాలతో కేంద్ర ప్రభుత్వం క్రిస్టియన్, ముస్లిం మతాల ప్రజలపై దాడులు జరిపి చిత్రహింసలకు గురిచేస్తూ.. మతాల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ సంపదను కొల్లగొట్టి కార్పొరేట్లకు దారదత్తం చేస్తుందని విమర్శించారు. ఆంధ్రకు ఇస్తామన్న ప్రత్యేకహోద ఊసేలేకుండా చేసిందని మండిపడ్డారు. 32 మంది ప్రాణ త్యాగం చేసి విశాఖ ఉక్కును సాధించుకుంటే దాన్ని ప్రైవేటుపరం చేయడానికి బిజెపి చూస్తుందన్నారు. ఆ పార్టీకి తొత్తులుగా రాష్ట్రంలో టిడిపి, జనసేన, వైసిపి వ్యవహరించడం ఎంతవరకు సమంజసమన్నారు. అటువంటి పార్టీలకు సాగనింపడానికి సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్ ఏకమై రానున్న ఎన్నికల్లో కూటమిగా రాష్ట్రంలో పోటీ చేయనున్నామన్నారు. ప్రజలందరూ గమనించి ఈ కూటమిని గెలిపించడానికి ముందుకు రావాలన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు ఎం.కృష్ణమూర్తి మాట్లాడుతూ.. కురుపాం నియోజకవర్గంలో సిపిఎం అభ్యర్థికి గతంలో ఒకసారి ప్రజలు అవకాశం ఇచ్చారాని.. మళ్లీ మనమందరం ఒక తాటిపైకి వచ్చి ప్రచారానికి వెళ్తే కచ్చితంగా విజయం సాధిస్తామన్నారు. కావున సిపిఎం శ్రేణులు నాయకులందరూ కష్టపడి రానున్న ఎన్నికల్లో మన అభ్యర్థి గెలిపించుకోవడానికి సిద్ధంగా ఉండాలన్నారు. 10వ తేదీన జరిగే మన్యం బంద్‌తోనే మన ఎన్నికల ప్రచారం ప్రారంభం అవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె. సుబ్బారావమ్మ, సిపిఎం జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.మన్మథరావు, కె.గంగునాయుడు, ఎం.రమణ, ఎం.తిరుపతిరావు, వి.ఇందిరా, నియోజకవర్గంలో గల సిపిఎం నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 15నుంచి ఒంటిపూట బడులు

- **18 నుంచి టెన్త్ పరీక్షలు**
- **ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వ విద్యాశాఖ**

**హైదరాబాద్, మార్చి7(పీపుల్స్ మోటివేషన్) :**

వేసవి తీవ్రత పెరుగుతున్నందున ఈ నెల 15 నుంచి ఒంటి పూట బడులు నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. మార్చి 15 నుంచి ఏప్రిల్ 23 వరకు అంటే విద్యా సంవత్సరం ముగిసే వరకు రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలల్లో ఒంటి పూట బడులు నిర్వహించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు బడులు నడపాలని స్పష్టం చేసింది.ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు 12:30 గంటలకు మధ్యాహ్న భోజనం పెట్టి పంపించాలని నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేసింది. పదో తరగతి పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులకు ప్రత్యేక తరగతులు యథావిధిగా కొనసాగుతాయని ఉత్తర్వుల్లో పేర్కొంది. పది పరీక్షలు నిర్వహిస్తున్న కేంద్రాల్లో పాఠశాలలు మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 5 వరకు కొనసాగుతాయని వెల్లడించింది. ఏప్రిల్ మూడోవారం వరకు ఒంటిపూట బడులు కొనసాగనున్నట్లు విద్యాశాఖ తెలిపింది. విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని మధ్యా హ్నం 12.30 గంటలకు అందజేస్తారు. ఈ స్కూళ్లలో ముందుగా మధ్యాహ్నం భోజనం అందజేసి.. ఆ తర్వాత తరగతులు కొనసాగించనున్నారు. 10వ తరగతి పరీక్షలు ముగిసిన తర్వాత..యథావిధిగా ఉదయంపూట తరగతులు నిర్వహించనున్నారని రాష్ట్ర విద్యాశాఖ పేర్కొంది. విద్యార్థుల పరీక్షల అనంతరం వేసవి సెలవులపై ప్రకటన చేయనున్నట్లు విద్యాశాఖ తెలిపింది. అలాగే.. తెలంగాణలో మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు పదోతరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహించనున్న నేపథ్యంలో.. విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు ప్రత్యేక తరగతులను నిర్వహించనున్నారు. పరీక్షలు ప్రారంభమైన తర్వాత పరీక్ష జరిగే కేంద్రాల్లో మధ్యాహ్నం తరగతులు నిర్వహిస్తారు. మధ్యాహ్నం 1 గంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు తరగతులు నిర్వహిస్తారు. తెలంగాణలో పాఠశాల విద్యాశాఖ అధికారులు ప్రకటించిన షెడ్యూలు ప్రకారం మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. మార్చి 30తో ప్రధాన పరీక్షలు, ఏప్రిల్ 2తో ఒకేషనల్ పరీక్షలు ముగియనున్నాయి. మార్చి 18న ఫస్ట్ లాంగ్వేజ్, మార్చి 19న సెకండ్ లాంగ్వేజ్, మార్చి 21న థర్డ్ లాంగ్వేజ్, మార్చి 23న మ్యాథమెటిక్స్, మార్చి 26న ఫిజికల్ సైన్స్, మార్చి 28న బయలాజికల్ సైన్స్, మార్చి 30న సోషల్ స్టడీస్ పరీక్ష నిర్వహించనున్నారు. ఇక ఏప్రిల్ 1న ఓరియంటెల్ పేపర్-1, ఒకేషనల్ కోర్సులకు, ఏప్రిల్ 2న ఓరియంటెల్ పేపర్-2 పరీక్ష నిర్వహించనున్నారు. ఆయాతేదీల్లో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు నిర్వహించ నున్నారు. అయితే సైన్స్ పరీక్షకు మాత్రం ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.50 వరకు, ఒకేషనల్ కోర్సుకు ఉదయం 9.30 నుంచి 11.30 గంటల వరకు పరీక్ష జరుగుతాయి. ఈ ఏడాది పదోతరగతి పరీక్షలకు దాదాపు 5.50 లక్షల మంది విద్యార్థులు హాజరుకానున్నారు.

# మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి రాజీనామా

- **అనూహ్య నిర్ణయం తీసుకున్న పద్మ**



**అమరావతి, మార్చి7(పీపుల్స్ మోటివేషన్) :**

ంధ్రప్రదేశ్‌లో రాజకీయాలు చాలా వేగంగా మారుతున్నాయి. నోటిఫికేషన్ రాకుండానే ఊహించని మార్పులు చోటు చేసుకుంటున్నాయి. మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ అనూహ్యంగా రాజీనామా చేశారు. అసలు ఆమె ఎందుకు రాజీనామా చేశారు. దీని వెనుకు ఉన్న రాజకీయ కారణమేంటనే చర్చ ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఊపందుకుంది. జగన్‌కు అత్యంత నమ్మకమైన వైసీపీ నేతల్లో వాసిరెడ్డి పద్మ ఒకరు. అందుకే అధికారంలోకి వచ్చిన వెంటనే ఆమెను మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా చేశారు. ఆమె ఎమ్మెల్యే ఎన్నికల్లో పోటీ చేయాలని భావించినప్పటికీ సమీకరణాలతో ఆమెకు టికెట్ దక్కలేదు. దీంతో ఈ పదవిని జగన్ అప్పగించారు. హిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ప్రభుత్వంపై ఈగ వాలనీయకుండా చూసుకున్నారు. ప్రభుత్వానికి మహిళలకు మధ్య వారధిలా నిలిచారు. మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రాలు, దిశ చట్టం గురించి విస్తృతంగా ప్రచారం కల్పించారు. మహిళా కోటాలో ఈసారి వైసీపీ టికెట్ తనకు వస్తుందని చాలా బలంగా నమ్మారు వాసిరెడ్డి పద్మ. మైలవరం, జగ్గయ్యపేట రెండింటిలో ఏదో ఒక చోట నుంచి తనకు టికెట్ వస్తుందని కూడా ఆశించారు. కానీ సమీకరణాలు, ఇతర కారణాలతో ఆమెకు టికెట్ ఇవ్వలేకపోయారు. దీనిపై కాస్త నొచ్చుకున్నట్టు కూడా తెలుస్తోంది. అయితే తన రాజీనామాకు పార్టీ టికెట్‌కు సంబంధం లేదని చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మరోసారి వైసీపీ ప్రభుత్వం వచ్చేందుకు, జగన్‌ను రెండోసారి సీఎంగా చేసేందుకే రాజీనామా చేసినట్టు వాసిరెడ్డి పద్మ చెబుతున్నారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉంటూ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనలేమని.. అందుకే ఆ పదవికి రాజీనామా చేస్తున్నట్టు చెబుతున్నారు. ఎన్నికల సందర్భంగా ప్రజలతో మమేకం కావాలన్నా... ప్రత్యర్థులు చేస్తున్న విమర్శలకు కౌంటర్ ఇవ్వాలన్నా పార్టీ వేదికే అందుకు కరెక్ట్‌గా వాసిరెడ్డి పద్మ భావిస్తున్నారు.

06 జనరల్ న్యూస్

పీపుల్స్ మోటివేషన్
People's Motivation
తెలుగు దినపత్రిక

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

- విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా
- ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి జయరాములు



**పెబ్బేరు, మార్చి 07 (పీపుల్స్ మోటివేషన్):-**

పెబ్బేరు మండల పరిధి,ప్రాథమిక పాఠశాల రంగాపూర్ లో గురువారంరోజు, 20 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహించి పాఠశాల నిర్వహణను ఘనంగా నిర్వహించుకున్నారు. ఆ తరువాత నిర్వహించుకున్న సమావేశానికి ముఖ్యఅతిథిగా జయ రాములు మండల విద్యాశాఖ అధికారి, ప్రతి విద్యార్థి ఉన్నతమైన స్థాయిలో ఎదగాలని విద్యాధికారి జయరాములు తెలిపారు.విశిష్ట అతిథులుగా ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు గోవర్ధన్ రెడ్డి, విజయకుమార్ హాజరై విద్యార్థులను అభినందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారిగా నరేష్ కుమార్ , మండల విద్యాశాఖ అధికారిగా సంజీవ్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా వేదాంజలి అను విద్యార్థులు బాధ్యతలు నిర్వహించారు. బోధనలో మంచి ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులైన విద్యార్థులకు బహుమతి ప్రదానోత్సవం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు చాత్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దేవుడి భూములను కాపాడుకుదాం

- సంత స్థలం ప్రతి వ్యాపారస్తుని హక్కు
- సంత స్థల విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డితో చర్చిస్తాను
- పెబ్బేరు మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిద్దాం
- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి



**పెబ్బేరు/వనపర్తి, మార్చి 07 (పీపుల్స్ మోటివేషన్):-**

పెబ్బేరు పట్టణ పరిధిలో చెలిమిళ్లకు చెందిన టీచర్ దొడ్ల దయానంద్ తండ్రి దొడ్ల పెద్ద శ్రీనివాసులు దశదిన కర్మ కార్యక్రమం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పాల్గొన్నారు. మృతుడి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులతో వారంతపు సంత స్థలం వివాదానికి సంబందించిన అంశాలపై చర్చించారు. దేవుడి భూములు దేవుడికే చెందాలన్నారు. దేవుడి మన్యాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సంత స్థలం విషయంలో గత ప్రభుత్వం చేసిన తప్పిదలను సీఎం రేవంత్ రెడ్డితో చర్చించి సంత స్థలాన్ని కాపాడేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. దేవాదాయశాఖ శాఖ మంత్రి కొండా సురేఖతో సంత స్థలం విషయంపై చర్చిస్తామన్నారు. సంత స్థలాన్ని కాపాడి పూర్వవైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కారుపాకుల వెంకట్రాములు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, పట్టణ కిసాన్ సెల్ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, పాతపల్లి సర్పంచు రవీందర్ నాయుడు, కాంగ్రెస్ నాయకులు ఈశ్వర్ రెడ్డి, బుల్లెట్ రాముడు, దేవన్న గౌడ్, టైలర్ రాజు, రాజు గౌడ్, భరత్ కుమార్, గంధం అంజి, వడ్డె అంజి, ఖాసీం, మేఘా రెడ్డి, దయానంద్ తదితరులు ఉన్నారు.

# ఉక్రియిన్‌పై క్షిపణిదాడి

**న్యూఢిల్లీ, మార్చి7(పీపుల్స్ మోటివేషన్) :**

రష్యా, ఉక్రెయిన్ దేశాల మధ్య యుద్ధం మొదలై గత నెల నాటికి రెండు సంవత్సరాలు పూర్తయ్యింది. అయినా కూడా పలు దేశాల నేతలు ప్రయత్నాలు చేసినా కూడా ఇప్పటి వరకు ఈ దేశాల మధ్య శాంతి నెలకొనలేదు. ఇప్పటికీ యుద్ధం కొనసాగుతూనే ఉంది. ఈ క్రమంలోనే ఉక్రేనియన్ అధ్యక్షుడు జెలెన్స్కి, గ్రీస్ ప్రధాన మంత్రి కిరియాకోస్ను కలిసేందుకు వెళ్లిన సమయంలో మరో ఎటాక్ జరిగింది. అయితే అతని కాన్వాయ్ అతి సమీపంలోనే రష్యా క్షిపణిచే దాడి జరుగగా ఇద్దరు దేశాల నేతలు తృటిలో తప్పించుకున్నారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ గ్రీక్ ఎంబసీకి చేరుకున్నప్పుడు 100 మీటర్ల దూరంలో రష్యన్ క్షిపణి దాడి జరిగిందని తెలుస్తోంది. ఆ క్రమంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ స్వల్పంగా తప్పించుకున్నట్లు చెబుతున్నారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత జలెన్స్కీకి అతి సమీపంలో క్షిపణి దాడి జరగడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ ఘటన చాలా నష్టాన్ని కలిగించిందని తనకు తెలుసని జెలెన్స్కీఈ ఘటన తర్వాత అన్నారు. తన దగ్గర ఇంకా అన్ని వివరాలు లేవని, కానీ చాలా మంది మరణించారని వెల్లడించారు.

# రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుల ఎంపిక

**భద్రాచలం, మార్చి 07 ( పీపుల్స్ మోటివేషన్):-**

ఈనెల 9, 10వ తేదీలలో హైదరాబాదులోని చందానగర్ లో రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు చెందిన ఐదుగురు క్రీడాకారులు ఒక క్రీడాకారిని ఎంపికైనట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జివి రామిరెడ్డి తెలిపారు. మామిడి భూమికి 74 కేజీల విభాగంలో, ఎస్ భరత్ కుమార్ 59 కేజీల విభాగంలో, ఎం వంశీ 66 కేజీల విభాగంలో వి కాశి కుమార్ 74 కేజీల విభాగంలో, మహంతి వెంకటకృష్ణ జి ( సుధా జ్యువెలర్స్ అధినేత ) 74 కేజీల విభాగంలో, గాలి రామ్మోహన్రావు 105 కేజీలు విభాగంలో ఎంపికైనట్లు తెలిపారు. ఈ ఎంపికైన క్రీడాకారులను, జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు, భోగాల శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్, డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, డాక్టర్ నరసింహారెడ్డి, పట్టణంలోని ప్రముఖులు, రాజకీయ నాయకులు, క్రీడా సంఘాల నాయకులు, పట్టణ ప్రముఖ సంఘ సేవకుడు, గాదె మాధవరెడ్డి, మరియు సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారులు అభినందించడం జరిగింది.



# నైస్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో యూనిఫారాల పంపిణీ





**చింతూరు డివిజన్, మార్చి 07 (పీపుల్స్ మోటివేషన్):-**

నైస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చదువుకునే గిరిజన విద్యార్థులకు యూనిఫాంలు పంపిణీ చేయడం జరిగింది. అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం మండలంలో చిన్న బీరంపల్లి, పెద్దభీరంపల్లి, జగమట్లపాలెం, ఉసిరిజొన్నల, దొరమడుగల, మూలపాడు, గొట్లగూడెం మరియు గాంధీనగరం గ్రామాలలో సుమారు 250 మంది విద్యార్థులకు యూనీఫాంలు పంపిణీ చేయడం జరిగింది. ఈ నైస్ స్వచ్ఛంద సేవాసంస్థ ఏ ఆసరా లేని పిల్లలని చేరదీసి వారికి ఉచితముగా విద్య మరియు భోజన వసతులు ఏర్పాటు చేసి గుంటూరు జిల్లా నాథెండ్ల మండలం, మైనంపాడు గ్రామం కేంద్రముగా విద్యా అవకాశాలు అందిస్తున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ విద్యార్థి విద్యను అభ్యసించాలంటే అన్ని రకాల సౌకర్యాలతోపాటు పాఠశాలలోని విద్యార్థులు పేద,ధనిక అనే తేడా లేకుండా విద్యార్థులందరు సమానమే అనే భావనను విద్యార్థుల మనసులో కలిగించడానికి ఒకే రకమైన యూనిఫారం ధరించడం ద్వారా దాని వల్ల విద్యార్థులలో తారతమ్యాలు,న్యూన్యత భావాలు లేకుండా చేయడం,అభ్యసన పట్ల ఆసక్తి కనబరుచుట కోసం యూనిఫాంలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.రంపచోడవరం మండలంలో యూనీఫాంలు పంపిణీ చేసిన పిల్లల తల్లిదండ్రులు పి.పూర్ణచంద్రరావు నైస్ సంస్థ వ్యవస్థాపకులు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. భవిష్యత్తులో పేద విద్యార్థులకు విద్యనందించటం కొరకు మరిన్ని కార్యక్రమాలు ఈ ప్రాంతంలో చేపట్టడం జరుగుతుందని సంస్థ ప్రతినిధులు మంగతాయారు మరియు ఈక బుల్లి కొండలు దొర చోళ్ళ బొజ్జ రెడ్డి చెప్పడం జరిగింది.

# మంత్రి కొండ సురేఖ ఆర్ఎస్పీకి బహిరంగ క్షమాపణ చెప్పాలి

- కే.వి రమణ బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

**బూర్గంపాడు, మార్చి 07 (పీపుల్స్ మోటివేషన్):-**



బూర్గంపాడు మండల కేంద్రంలో జరిగిన అత్యవసర సమావేశంలో బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే విరమణ మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు మాజీ సీఎం కేసీఆర్ మరియు బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ అధ్యక్షుడు డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ సార్ సంయుక్తంగా మీడియా సమావేశం ఏర్పరిచి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఉమ్మడిగా పోటీ చేయాలన్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని తెలియజేశారు. ఈ సందర్భంలో అటవీ, పర్యావరణ మరియు దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సర్ పై అహంకార పూరితంగా నిన్న ఒక సందర్భంలో మంత్రివర్యులు మాట్లాడుతూ బహుజన్ సమాజ్ పార్టీ రౌడీల పార్టీ, గుండాల పార్టీ అని పేర్కొనడం ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఒక రౌడీల అసాంఘిక శక్తులను పెంచి పోషిస్తున్నారని అభ్యంతరకర పదజాలంతో దూషించడాన్ని తీవ్రంగా ఖండించారు. మంత్రి వ్యాఖ్యలతో బహుజన వర్గాల్లో తీవ్రమైన భావోద్వేగం రగిలిందని ఈ వ్యాఖ్యల్ని బేషరతుగా ఉపసంహరించుకోవాలని లేదంటే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. బహుజన నాయకుడు మచ్చలేని మనిషి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ లాంటి గొప్ప నాయకుని పై అవాకులు చవాకులు మాట్లాడే ముందు తన గతం గుర్తు తెచ్చుకోవాలని గతంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చుట్టూ చేసిన ప్రదక్షిణలు, టిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ ఇంటిముందు పడిగాపులు కాసిన రోజులు మంత్రి మరిచిపోయారని ఎద్దేవా చేశారు. అదేవిధంగా బహుజన మేధావులం అని చెప్పుకుంటున్న మాజీ కలెక్టర్ ఆకునూరి మురళి, ధర్మసమాజ్ పార్టీ అధినేత విషార్ధన్ మహారాజ్ ఇరువురు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సర్ పై తమ అక్కసును వెళ్ళగకుతున్నారు. ఎన్నో సందర్భాల్లో మీడియా ముఖంగా కలిసి పనిచేద్దామని ఆర్ఎస్పీ సర్ పిలుపునిస్తే దానిని మరిచి ఎవరికి నచ్చిన దారిలో వారు అంటకాగి నేడు ఆర్ఎస్పీని విమర్శించడం సిగ్గుచేటని దుయ్యబట్టారు. ఆర్ఎస్పీ ఒక్కరు కాదని కోట్ల మంది బహుజనల ఆరాధ్య నాయకుడని ఆర్ఎస్పీ గురించి మాట్లాడేటప్పుడు ఒళ్ళు దగ్గర పెట్టుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే విరమణ, జిల్లా సలహాదారులు గాడిద దామోదర్, బీఎస్పీ సీనియర్ నాయకులు ఈసంపల్లి నరసింహారావు, ఇల్లెందుల శేషు, జిల్లా ఈసీ మెంబర్ పూణేమ్ నరేష్, పినపాక నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి పాయం సింగరాజు, కంచర్ల సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

# పాడేరులో లాభర్తీ సంపర్క అభియాన్‌లో లబ్దిదారులకు కేంద్ర ప్రభుత్వ పథకాలుపై ప్రచారం

**పాడేరు, మార్చి 07 ( పీపుల్స్ మోటివేషన్):-**

పాడేరు మండలం లో 270,271 బూత్ ల్లో బీజేపీ రాష్ట్ర పార్టీ ఆదేశాలు మేరకు లాభర్తీ సంపర్క అభియాన్ కార్యక్రమం గురువారం బీజేపీ ఆలూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లా రామకృష్ణ అద్వర్యం లబ్దిదారుతో సంపర్క లో జరిగింది ఈ కార్యక్రమంలో బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక లబ్ధిదారుల కేంద్రం నుంచి అమలు చేస్తున్న పథకాలు అందుకుంటున్న లబ్ధిదారుల మాట్లాడుతూ బీజేపీ ప్రధానమంత్రి నరేంద్రమోదీ అందిస్తున్న పథకాలు వివరించారు, ప్రధానమంత్రి కిసాన్ సమ్మన్ నిధులు, గరీబ్ కళ్యాణ్ యోజన ద్వారా ఉచితంగా బియ్యాన్ని ,జలజీవన్ మిషన్ ద్వారా మంచినీటి సదుపాయాలు ఇంటిఇంటి కి, ప్రధానమంత్రి అవాస్ యోజన ఇళ్ళు మంజూరు చేస్తున్నారు అని వారికి తెలిపారు ఈ సందర్భంగా గ్రామస్తులు కేంద్ర ప్రభుత్వ పథకాలు పై కరపత్రాలు పంపిణీ చేశారు,కిసాన్ సమ్మన్ లబ్ధిదారులు ప్రధాన మంత్రి కి ధన్యవాదాలు తెలిపారు, రాబోయే ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వం కి మద్దతు ఇవ్వాలని కోరారు.



తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

శుక్రవారం | మార్చి | 8 | 2024




# శివరాత్రికి ఏడుపాయల ముస్తాబు

- వనదుర్గామాతకు ఘనంగా జాతర
- భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు

**మెదక్, మార్చి7(పీపుల్స్ మోటివేషన్) :**

మహాశివరాత్రి సందర్భంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల జాతరకు భారీగా ఏర్పాట్లు చేశారు. ఇక్కడికి వేలాదిగా భక్తులు తరలి రానుండడంతో పెద్ద ఎత్తున ఉత్సవాలు జరుగతాయి. శివరాత్రిని పురస్కరించుకుని ఇక్కడ పెద్దఎత్తున జాతర జరగనుంది. ఏటా మహాశివరాత్రి సందర్భంగా ఏడుపాయలలో జాతర కన్నుల పండువగా నిర్వహిస్తారు. మూడు రోజులపాటు పెద్దఎత్తున జరిగే ఈ జాతరను ప్రభుత్వం రాష్ట్ర ఉత్సవంగా నిర్వహిస్తోంది. ఏడుపాయలలోని ఆలయం ఏడాది పొడుగునా నిత్యం దీపధూప నైవేద్యాలతో అలరారుతోంది. మంజీరా ఏడుపాయల్లో ఓ పాయ ఒడ్డున రాతిగుహలో వనదుర్గామాత కొలువై ఉంది. నల్లసరపు రాతితో చెక్కి, కొట్టొచ్చినట్టుండే అమ్మ రూపం ఆకట్టుకుంటుంది. భక్తుల సౌకర్యార్థం జాతర ప్రాంగణంలో మొత్తం పది చోట్ల జల్లు స్నానాలకు ఏర్పాట్లు చేశారు.మహాశివరాత్రి మరుసటి రోజు సంప్రదాయం ప్రకారం వందకుపైగా ఎద్దుల బండ్లు, గుమ్మటాల బండ్లను జాతర ప్రాంగణంలో వూరేగిస్తారు. ఈ బండ్ల వూరేగింపు రసరమ్యంగా సాగుతుంది. మూడో రోజు రథోత్సవంతో ఉత్సవాలు ముగుస్తాయి. రాష్ట్ర ఉత్సవం కావడం, లక్షలాదిగా భక్తులు తరలిరానుండడాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లా అధికార యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేసారు. గలగలపారే మంజీరా నదీ పాయల్లో పుణ్యస్నానాలు చేసి, కోరిన కోర్కెలు తీర్చే శక్తిగా కీర్తించే వనదుర్గామాతను దర్శించుకుని తరిస్తారు. దుర్గామాత ఆలయం ముందు జల్లు స్నానాలకోసం ఏర్పాటు చేసిన పైపులకు మరమ్మతులు చేయించి నీటి సరఫరా కోసం మోటార్లు బిగించారు. తాగునీటి వసతి, మరుగుదొడ్ల సౌకర్యాన్ని గ్రామీణ నీటి సరఫరా విభాగం ఆధ్వర్యంలో చేపట్టారు. భక్తులు పెద్దసంఖ్యలో తరలిరావడాన్ని దృష్టిలో ఉంచుకుని జాతర ప్రాంగణంలో తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేసారు. లక్షల్లో భక్తులు వచ్చే అవకాశం ఉండడంతో ప్రాంగణంలో పరిశుభ్రత నెలకొల్పేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. చెత్త ఎక్కడ పడితే అక్కడ వేయకుండా ఉండేందుకు చెత్తకుండీలు ఏర్పాటు చేసారు. తక్షణమే తగిన వైద్య సేవలు అందించేందుకు వీలుగా ఒక ప్రధాన శిబిరంతోపాటు పది చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేసారు. ఏడుపాయలకు హాజరయ్యే భక్తులకు ఇబ్బందులు రాకుండా చర్యలు చేపట్టినట్లు ఆలయ కమిటీ తెలిపింది. మహిళలు బట్టలు మార్చుకోవడానికి తాత్కాలికంగా షెడ్లను ఏర్పాటు చేస్తామన్నారు. భక్తులకు క్యూలైన్లలో తాగు నీటిని అందించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. సికింద్రాబాద్, నారాయణఖేడ్, జహీరాబాద్, హైదరాబాద్ తదితర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులను ఆర్టీసీ వారు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.



## నివాళులర్పించిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు

**శ్రీరంగాపూర్ /వనపర్తి, మార్చి 07 (పీపుల్స్ మోటివేషన్):-**



శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని కంబాలాపూర్ గ్రామంలో కే రామచంద్రారెడ్డి మరణించడంతో వారికి నివాళు లర్పించిన తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి ఇట్టి కార్యక్రమంలో కంబాలపురం ఎంపిటిసి ఎల్ల స్వామి యాదవ్, మండల అధ్యక్షులు రాములు యాదవ్, మండల ఉపాధ్యక్షులు అశోక్ కుమార్ రెడ్డి, పెబ్బేరు మండల అధ్యక్షులు విజయ వర్ధన్ రెడ్డి, బైరవని శ్రీని వాసులు, ప్రతాప్ రెడ్డి, రాముడు యాదవ్, ఆటో రమేష్ యాదవ్, చటమోని రాజకుమార్, ఈశ్వరయ్య, వెంకటేష్ సాగర్, మొగులయ్య, తాతయ్య, గురువయ్య నాయక్, వడ్ల వెంకటయ్య, మల్లేష్ యాదవ్, తదితరులు పాల్గొనడం జరిగింది

## అంతర్జాతీయ మహిళా ముందస్తు దినోత్సవం

- మహిళ ఉపాధ్యాయులను సన్మానించిన విద్యాధికారి



**పెబ్బేరు, మార్చి 07 (పీపుల్ మోటివేషన్):-**

పెబ్బేరు మండల పరిధి రంగాపురం గ్రామంలో గురువారం, అంతర్జాతీయ మహిళా దినోత్సవం లో భాగంగా మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న మండల విద్యాధికారి,మార్చి 8వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ముందస్తులో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల %ఎ%రంగాపూర్ యందు పెబ్బేరు ఉమ్మడి మండల విద్యాధికారి జెడ్పిహెచ్ఎస్ రంగాపూర్,ప్రధానోపాధ్యాయులు ఎస్ జయ రాములు, పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయ మణులను ఘనంగా సన్మానించి జ్ఞాపికను అదేవిధంగా, మహిళా శక్తియుక్క ప్రాధాన్యత గురించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు బాలికల చదువు ఇంటికి సమాజానికి దేశానికి వెలుగు లాంటిదని కావున బాలికలందరూ చదవాల్సిన అవసరం ఉన్నదని అనేక రంగాల్లో వారు నేడు ముందస్తులో ఉన్నారని ముందు భాగంలో ఉన్నారని అలాగే భవిష్యత్తులో బాలికలు వారి వారి లక్ష్యాలను పూర్తిచేసుకుని ఎంచుకున్న రంగంలో ముందుకెళ్లాలని అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడారు ఈ కార్యక్రమంలో గోవర్ధన్ రెడ్డి ,రాంప్రసాద్, ఎంఎన్ విజయకుమార్, నాగన్న, మల్లికార్జున్, వరలక్ష్మి, ఇందిరా, పర్వీన్ సుల్తానా, దేవా తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ కళావైభవం వేయిస్తంభాల గుడి

- శివరాత్రి వేడుకలకు ముస్తాబు




**వరంగల్, మార్చి7(పీపుల్స్ మోటివేషన్) :**

కాకతీయుల కళావైభవానికి, భక్తి పారవశ్యానికి నిలయం హన్మకొండ వేయి స్తంభాల దేవాలయంలో శివరాత్రి వేడుకలు వైభవంగా నిర్వహిస్తారు. ఇక్కడ శివరాత్రి ఉత్సవ వేడుకల ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి. భక్తి భావంతో పాటు ఆలయంలో శిల్పకల ఉట్టిపడుతుంది. వేయి స్తంభాల దేవాలయాన్ని త్రికుటాలయంగా పిలుస్తారు. వేయి స్థంబాల పేరుతో నిర్మితమైన ఆలయ వైభవం నేటికి కొనసాగుతుంది. ఈ దేవాలయంలో శివలింగాన్ని రుద్రేశ్వర స్వామిగా కొలుస్తారు. అంతేకాదు వేయిస్థంభాల దేవాలయానికి మరో విశిష్టత ఉంది. శివరాత్రికి ఇక్కడ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. వేలాదిగా భక్తులు స్వామి వారిని అభిషేకిస్తారు. దీంతో ఇక్కడ శివునితోపాటు విష్టుమూర్తి, సూర్య భగవానుడు కొలువుదీరాడు. 850 ఏళ్ల ఘనచరిత కలిగి దేశంలోనే ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో ఒకటిగా గుర్తింపు పొందిందీ ఆలయం. క్రీ.శ. 1163లో కాకతీయుల రాజు రుద్రదేవుడి హయాంలో వేయిస్తంభాల ఆలయాన్ని నిర్మించారు. వేయి స్తంభాలతో ఆలయంతో పాటు ఆలయానికి ఎదురుగా కళ్యాణ మండపాన్ని అత్యంత సుందరనీగా తీర్చిదిద్దారు. కాకతీయులు శివభక్తులు కావడంతో వేయిస్తంభాల దేవాలయంలో భారీ ఆకారంలో ఉన్న శివలింగాన్ని ప్రతిష్టించారు. శైవ క్షేత్రాల్లో సాధారణంగా శివునికి, శివలింగానికి ఎదురగా నందీశ్వరుడు ఉంటారు. కానీ వేయిస్తంభాల దేవాలయంలో బిన్నంగా సూర్యభగవానుడు కొలువై ఉంటారు. ఈ ఆలయం మరో విశిష్టతను కల్గిఉంది. హరిహర వేదాలు రాకుండా ఆలయానికి త్రికూటాలయంగా నామకరణం చేసి శివునికి ఎడమై వైపున విష్టుమూర్తిని, ఎదురుగా సూర్యభగవానున్ని ప్రతిష్టించారు. విష్టుమూర్తి కి నిత్యకళ్యాణం మచ్చతోరణం అన్నట్లు నిత్యపూజలు జరుగుతాయి కాబట్టి విష్టుమూర్తికి ఎదురుగా నందీశ్వరుడి విగ్రహం విగ్రహం వెనకాల కళ్యాణమండపం నిర్మించారు. ఇక్కడ శివునితోపాటు విష్టుమూర్తి, సూర్యభగవానుడు నిత్య పూజులు అందుకోనేవారు. ఆలయంలోని శివలింగంపై ఉదయం 5 గంటల 30 నిమిషాలు 6 గంటల మధ్యంలో సూర్యకిరణాలు నేరుగా పడతుంటాయి.


## వేములవాడలో భారీ ఏర్పాట్లు



**వేములవాడ,మార్చి7(ఆర్ఎన్ఎ):**

వేములవాడలో శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహిస్తారు. ఏటా శిరాత్రి జాగారం కోసం వేలాదిగా భక్తులు తరలివస్తారు. వారి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇవో తెలిపారు. అలాగే రాజన్నను దర్శించుకునే భక్తులు రాజన్న ప్రసాదాలపై అంతే మక్కువ చూపుతారు. మహాశివరాత్రి జాతరకు రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాలనుంచి మూడు నుంచి నాలుగు లక్షల మంది వస్తారన్న అంచనాలో అధికార యంత్రాంగం ఉంది. భక్తులకు రాజన్న లడ్డూ ప్రసాదం అందించేందుకు ఇప్పటి నుంచే ఏర్పాట్లు చేస్తున్నారు. పెద్ద ఎత్తున లడ్డూ ప్రసాదాన్ని అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నారు. అవసరమైన లడ్డూలు సిద్ధం చేసి ఉంచుతామని, ఇవో పేర్కొన్నారు. మహాశివరాత్రి జాతరకు వచ్చే భక్తులకు స్వామివారి ప్రసాదం అందుబాటులో ఉండేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నారు.

## పట్టిసీమలో శివరాత్రి వేడుకలు



**ఏలూరు, మార్చి7(పీపుల్స్ మోటివేషన్) :**

మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా పట్టిసీమలో సకల ఏర్పాట్లు చేశారు. .పోలవరం మండలం పట్టిసీమ రేవులో దైవదర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశామని ఉత్సవ కమిటీ నిర్వాహకులు అన్నారు. తాటాకు పందిళ్లకు, మరుగుదొడ్లు, లైటింగ్, బారికేడ్లను ఏర్పాటు చేశారు. అందరి సహకారంతో ఉత్సవాలను విజయవంతం చేస్తామని, అందుకు అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేసామని అన్నారు. గూడెం మండలం వీరంపాలెంలోని బాలాత్రిపుర సుందరీదేవి పీఠంలో మహాశివరాత్రి ఉత్సవాలు మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించనున్నారు. స్వామివారి దర్శనార్థం ఆలయానికొచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ప్రాంగణంలో అన్ని ఏర్పాట్లు చేశారు. మంగళ వాయిద్యాలతో వేదమంత్రాలతో ఆలయ ప్రదక్షిణ, యాగశాల ప్రవేశం, విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచన, దీక్షాధారణ, మహావిద్య పారాయణ, వేదపారాయణ, సర్వదేవతా ఆవాహనం, గోపూజ, సూర్య నమస్కారాలు, మహాలింగార్చన, స్వామివారికి ఏకాదశ రుద్రాభిషేకం, మేథా సరస్వతి అమ్మవారికి లక్షపుష్పార్చన, విశ్వేశ్వరస్వామివారికి లక్ష బిల్వార్చన, ఆధ్యాత్మిక ఉపన్యాసం, భూప్రస్తార శ్రీచక్రార్చనతో ఉత్సవాలను ప్రారంభిస్తారు. తెల్లవారుజాము నుంచి స్పటికలింగేశ్వర స్వామివారికినదీ జలాలతో అభిషేకాలు, 5 గంటల నుంచి భక్తులకు స్వామివారి దర్శనం, వేదపారాయణ, రుద్రపారాయణ, రుత్వికులతో మహన్యాస పఠనం, మహాదేవునికి 12 రకాల విశేష ద్రవ్యాలతో మహాకుంభాభిషేకం చేస్తారు. విశ్వేశ్వర స్వామివారికి 11 లక్షల రుద్రాక్షలతో అర్చన, సర్వదేవతా హోమం, సంపూర్ణ పూర్ణాహుతి ఉంటుందని నిర్వాహకులు వెల్లడించారు.

## కొమురవెల్లి మల్లన్నకు పెద్దపట్నం

- శివరాత్రి వేడుకలకు సర్వం సిద్ధం

**సిద్దిపేట, మార్చి7(పీపుల్స్ మోటివేషన్) :**



కొమురవెల్లి మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మహాశివరాత్రి నాడు ఆలయం తరపున నిర్వహించే 'పెద్దపట్నం' ప్రత్యేక ఆకర్షణ కానుంది. ఈ వైవిధ్య పూజా కార్యక్రమం తెలంగాణకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. దీనికోసం భారీగా భక్తులు తరలిరానున్నారు. పట్నం' అంటే స్వామికి కల్యాణం చేయడం. హిందూ సంప్రదాయం ప్రకారం పెళ్లికి ముందు 'పోలు' (బియ్యంతో పోయడం) కార్యక్రమాన్ని కొమురవెల్లిలో వీరశైవ ఆగమశాస్త్ర ప్రకారం నిర్వహిస్తారు. ఆలయం వద్ద 'పట్నం' వేయడమంటే స్వామికి కల్యాణం చేసినట్లుగా భక్తులు భావిస్తారు. శివరాత్రి నాటి అర్ధరాత్రి పంచవర్ణాలతో పెద్దపట్నం వేస్తారు. దాదాపు 50 గజాల వైశాల్యంతో వేసే ఈ ముగ్గును వివిధ ఆకారాలతో 42 వరుసలతో వేస్తారు. 3 గంటల పాటు 20 మంది ఒగ్గు పూజారులు, కళాకారులు దీనికోసం శ్రమిస్తారు. క్వింటాళ్ల కొద్దీ పసుపు, కుంకుమ, తంగేడు ఆకులతో తయారైన చూర్ణం, బియ్యపు పిండిని వినియోగిస్తారు. పట్నం వేయడం పూర్తయ్యాక ఆలయ అర్చకులు స్వామి ఉత్సవ విగ్రహాలను వూరేగింపుగా తీసుకొచ్చి పెద్దపట్నం వద్ద నిలిపి, పూజలు నిర్వహిస్తారు. అక్కడే స్వామి కల్యాణం నిర్వహిస్తారు. గతంలో ఆలయం ముందు గంగరేణి చెట్టు వద్ద పట్నం వేసేవారు. రెండేళ్లుగా తోటబావి వద్ద నిర్మించిన కల్యాణ వేదికపై ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అందంగా, అకర్షణీయంగా పంచ రంగుల చూర్ణం (పొడి)తో ముగ్గు (పట్నం) పరుస్తారు.మొదట ఉత్సవ విగ్రహాలతో అర్చకులు పెద్దపట్నం దాటుతారు. ఆ సమయంలో పసుపు పులుముకున్న పరిసరాలన్నీ శుభమస్తు అని దీవించినట్లుగా బంగారువర్ణాన్ని అద్దుకుంటాయి.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# బాలకృష్ణకు సెట్‌లో కోపం ఎక్కువ



## దర్శకుడు రవికుమార్ వ్యాఖ్యలపై అభిమానుల ఆగ్రహం

నందమూరి బాలకృష్ణ, తమిళ దర్శకుడు కెఎస్ రవికుమార్ తో రెండు సినిమాలు వరసగా చేశారు. 2018లో 'జై సింహ' ఆ తరువాత మరుసటి సంవత్సరం అంటే 2019లో 'రూలర్' అనే సినిమాకి పనిచేశారు. ఇప్పుడు రవికుమార్ వార్తల్లో వున్నారు, ఎందుకంటే అతను బాలకృష్ణపై చేసిన కొన్ని వ్యాఖ్యలకు అభిమానులు రవికుమార్ పై ఫైర్ అవుతున్నారు. ఇంతకీ విషయం ఏమిటంటే రవికుమార్ 'గార్డియన్' అనే తమిళ సినిమా మీడియా సమావేశానికి హాజరయి అక్కడ బాలకృష్ణపై చేసిన వ్యాఖ్యలు వైరల్ అయ్యాయి, అందుకని బాలకృష్ణ అభిమానులు రవికుమార్ ట్రోల్ చేస్తున్నారు. ఇంతకీ రవికుమార్ బాలకృష్ణ గురించి ఏమ్మన్నారంటే 'షూటింగ్ సమయంలో ఎవరేనా నవ్వితే బాలకృష్ణకి కోపం వస్తుందని, వెంటనే ఆ నవ్విన వ్యక్తిని పిలిచి కొడతారని' చెప్పారు రవి కుమార్. అలా ఒకసారి బాలకృష్ణతో సినిమా చేస్తున్నప్పుడు తన సహాయ దర్శకుడు అయిన శరవణన్ ని ఫ్యాన్ తనవైపు తిప్పమన్నాను అని, అతను అనుకోకుండా ఆ ఫ్యాన్ బాలకృష్ణ వేపు తిప్పాడని, ఆ గాలికి బాలకృష్ణ విగ్ ఒక్కసారిగా కదిలిందని, అది చూసి సహాయ దర్శకుడు వెంటనే నవ్వాడని చెప్పారు రవికుమార్. అతను నవ్వటం చూసి బాలకృష్ణకి వెంటనే కోపం వచ్చిందని, 'ఎందుకు నవ్వుతున్నావ్' అని గట్టిగా అతనిపై అరిచారని, ఎక్కడ సహాయ దర్శకుడిని కొడతాడో అని నేను బాలకృష్ణ దగ్గరికి వెళ్లి సర్ది చెప్పాను అని రవికుమార్ చెప్పుకొచ్చారు. అయినా కూడా బాలకృష్ణ వినలేదు అని, ఆ సహాయ దర్శకుడిపై అరిచి అక్కడనుంచి వెళ్లిపొమ్మని చెప్పారని రవికుమార్ అప్పుడు జరిగిన సంఘటనలను చెపుతూ బాలకృష్ణ గురించి చెప్పుకొచ్చారు. బాలకృష్ణ అభిమానులు రవి కుమార్ చేసిన వ్యాఖ్యలని తప్పుపట్టారు. బాలకృష్ణ వ్యక్తిత్వం తెలిసినవాళ్ళు ఎవరూ అలా మాట్లాడరని, ఎందుకంటే రవికుమార్ కి సినిమాలు ఎవరూ ఇవ్వనటువంటి సమయంలో బాలకృష్ణ పిలిచి మరీ అతనితో రెండు సినిమాలకి దర్శకత్వం ఇప్పించారని, అటువంటి బాలకృష్ణపై రవికుమార్ ఆలా వ్యాఖ్యలు చెయ్యడం తగదని అభిమానులు అంటున్నారు. దర్శకుడు చెప్పినట్లు చేసే నటుడు బాలకృష్ణ అని చాలా సందర్భాల్లో చెప్పి, ఇప్పుడు ఇలా వ్యంగ్యంగా మాట్లాడటం వలన బాలకృష్ణ కంటే అతని అభిమానులమైన మాకు ఇంకా ఎక్కువ కోపం వస్తోందని, రవికుమార్ పై సామాజిక మాధ్యమాల్లో బాలకృష్ణ అభిమానులు విరుచుకుపడుతున్నారు.





# రామ్‌చరణ్ బర్త్‌డే కానుక

**23న నాయక్ రీ రిలీజ్‌కు సన్నాహాలు**

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ బర్త్ డే కానుకగా ఆయన నటించిన సూపర్ డూపర్ హిట్ చిత్రం నాయక్ రీ రిలీజ్ కానుంది. రామ్ చరణ్ సరసన అందాల భామలు కాజల్ అగర్వాల్ అమలాపాల్ నటించిన ఈ చిత్రానికి వి.వి.వినాయక్ దర్శకత్వం వహించగా, డి.వి.వి.దానయ్య నిర్మించిన సంగతి తెలిసిందే. దాదాపు పన్నెండేళ్ల క్రితం వచ్చిన ఈ చిత్రం అభిమానులతో పాటు ప్రేక్షకులను ఎంతగానో అలరించింది. ఈ నేపథ్యంలో ఈ చిత్రం రీ రిలీజ్ అయితే మళ్ళీ చూడాలని ప్రేక్షకాభిమానులు కోరుకుంటున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రముఖ నిర్మాత నట్టి కుమార్ ఈ చిత్రాన్ని రీ రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. సందర్భంగా నట్టి కుమార్ మాట్లాడుతూ, 'మార్చి 27న రామ్ చరణ్ బర్త్ డేని పురస్కరించుకుని, కాస్త ముందుగా మార్చి 23న ఈ చిత్రాన్ని రీ రిలీజ్ చేస్తున్నాం. ఇందులో రామ్ చరణ్ తన పాత్రకు ప్రాణ ప్రతిష్ట చేశారు. హీరోయిన్లు కూడా పోటీ పడి నటించారు. మిగతా పాత్రధారులు కూడా తమ పాత్రలలో ఒదిగిపోయారు. చిత్రంలో అన్ని అంశాలు ఉన్నాయి. కామెడీకి కూడా పెద్ద పీట వేశారు. తమన్ సంగీతాన్ని అందించిన ప్రతీ పాట హైలైట్ గా ఉంటుంది. ఛోటా కె.నాయుడు సినిమాటోగ్రఫీ ఓ ఆకర్షణగా నిలుస్తుంది' అని అన్నారు.

# విమానంలో ప్రభాస్ ఫోటో తీసిన దిశాపటాని



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న తాజా చిత్రం 'కల్కి 2898 ఏడీ'. సైన్స్ ఫిక్షన్ జానర్‌లో వస్తున్న ఈ చిత్రానికి మహానటి సినిమా ఫేమ్ నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమా భారతీయ పురాతన ఇతిహాసం మహాభారతం కాలం నుంచి ప్రారంభమై 2898 సంవత్సరంతో పూర్తయ్యే స్టోరీతో ఈ మూవీ రానుంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న విషయం తెలిసిందే. అయితే కల్కి టీం ప్రస్తుతం ఇటలీలో ఉన్నారు. ఇటలీలోని ఓ ఐలాండ్‌లో ప్రభాస్, దిశాపటానీపై వచ్చే రొమాంటిక్ సాంగ్ తెరకెక్కిస్తున్నారు. ఇక ఆ షూటింగ్ సెట్స్ నుంచి మూవీ టీం, టెక్నికల్ వర్కింగ్ ఫోటోలు కొన్ని వచ్చి ఇప్పటికే వైరల్ అయ్యాయి. తాజాగా చిత్రయూనిట్ మరో ఆసక్తికర ఫోటోని పోస్ట్ చేసింది. ఈ షూటింగ్‌లో భాగంగా.. ఫ్లైట్‌లో వెళుతున్న ప్రభాస్‌ను దిశాపటానీ ఫొటో తీసింది. ఇక దిశా ఈ ఫొటో తీస్తున్న సమయంలో తీసిన ఫోటోని కల్కి టీం సోషల్ మీడియాలో షేర్ చేసింది. ప్రస్తుతం ఈ స్టిల్ నెట్టింట ఫుల్ వైరల్‌గా మారింది.

# నేడు కన్నప్ప ఫస్ట్ లుక్ విడుదల

టాలీవుడ్ హీరో మంచు విష్ణు హీరోగా రూపొందుతోన్న తాజా సినిమా 'కన్నప్ప' దూర్జటి విరచిత 'శ్రీకాళహస్తీశ్వర మహత్యం' కావ్యం ఆధారంగా మంచు విష్ణు నిర్మిస్తున్న ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ న్యూజిలాండ్‌లో జరుగుతుంది. ఇక అత్యంత భారీ బ్జడెట్‌తో పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రం రూపొందుతోంది. ఈ సినిమాకు సంబంధించి ఇప్పటికే మోషన్ పోస్టర్ విడుదల చేసిన విషయం తెలిసిందే. తాజాగా మూవీ నుంచి మేకర్స్ 'కన్నప్ప' ఫస్ట్ లుక్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మహా శివరాత్రి కానుకగా.. మార్చి 08 మధ్యాహ్నం 2.55 గంటలకు విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఇక ఈ చిత్రంలో అగ్ర హీరో ప్రభాస్ శివుడి పాత్రలో నటించబోతున్నారు. ఈ విషయాన్ని మంచు విష్ణు అధికారికంగా వెల్లడించారు. కన్నప్ప మొదట నాస్తికుడు అన్న విషయం తెలిసిందే. ఆ తర్వాత శివుడికి భక్తుడిగా మారతాడు. ఇక అతడు శివుడి భక్తుడిగా ఎలా మారాడు అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే. అయితే భక్త కన్నపస్ప పేరుతో కృష్ణంరాజు గతంలోనే హిట్ సినిమా అందించారు.




Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com